ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 25, అక్టోబర్ 2023 16 పేజీలు

## దసరా ఉత్సవం అదుర్స్

16వ పేజీలో...





## కన్నుల పండువగా శ్రీరామలీలా..

# మహోత్సవం

**భద్రాచలం ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. ఈ 10రోజులు రామాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు అష్టలక్ష్మి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా మంగళవారం విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారు నిజరూపలక్ష్మిగా భక్తులను కరుణించారు. శరన్నవరాత్రోత్సవాలు



16వ పేజీలో...



రామాలయంలో ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు

నిజరూపఅలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



2వ పేజీలో...

## తెలంగాణ ఉద్యమకారులను చిత్రహింసలు పెట్టింది మీరు కాదా..?

**జై తెలంగాణ అని అనని వారు నేడు తెలంగాణ సమాజంపై ప్రేమ ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు**

- తుమ్మలకు మద్దతు తెలుపుతున్నారని అసత్యప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు
- ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఇప్పుడు అవినీతి జరిగింది అంటున్నారు
- అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చింది
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

నాడు తెలంగాణ అంటే కళ్లెర్ర జేసీ ఉద్యమకారులపై లాఠీ దెబ్బల వర్షం కురిపించిన ఘనత మీది కాదా అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జై తెలంగాణ అని అనని వాడు నేడు తెలంగాణ సమాజంపై ప్రేమ ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.



2లో...

## తెలుగు రాష్ట్రాల్లో..

# అరాచక పాలన

- నా 40ఏళ్ల జీవితంలో ప్రతీకార రాజకీయం ఏనాడూ చూడలేదు
- ఖమ్మంలో అరాచక పాలనపై ప్రజల్లో తిరుగుబాటు
- సుస్థిర పాలన కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
- మాజీ మంత్రి తుమ్మల సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త, ఖమ్మం**

ప్రస్తుతం అటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇటు తెలంగాణ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అరాచక పాలన సాగుతోందని, ఇటువంటి ప్రతీకార రాజకీయాన్ని తన 40 ఏళ్ల జీవితంలో ఏనాడూ చూడలేదని మాజీ మంత్రి తుమ్మల

## పొంగులేటి, పువ్వాడ ఇద్దరూ

# కార్పొరేట్ రాజకీయ నాయకులే

## -మావోయిస్టు నేత ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :**

కార్పొరేట్ ఏజెంట్లకు సీట్లు ఇస్తున్న ప్రధాన పార్టీలు, పొంగులేటి పువ్వాడ అజయ్ ఇద్దరూ కార్పొరేట్ రాజకీయ నాయకులేనని, వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతున్న పార్టీలకు బుద్ధి చెప్పండంటూ భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ







2లో...



2వ పేజీలో...

## రాజు గారు చెప్పినా..

# కుదరని రాజీ

- తిరుగుబాటు కౌన్సిలర్లకు లక్షలు... సర్పంచ్‌లకు వేలు
- పాగా వేసేందుకు కుటిల యత్నం
- అసమ్మతిని రాజేస్తుంది ఎవరు
- వెన్నుపోటుకు వేచి చూస్తున్నారా.?
- 'కారు' దిగేందుకు కసరత్తులు చేస్తున్న ప్రజా ప్రతినిధులు.?
- కారణం ఏదైనా.. పార్టీకి కోలుకోలేని దెబ్బ...

**కొత్తగూడెం- ప్రభాతవార్త:**

" ప్రజాప్రతినిదులైనా సరే తమకు పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదు... తమకు విలువ ఇవ్వకుండా పార్టీలో చీదరింపులు... తిట్లు... బూతు పురాణంతో తమను అవమానానికి గురి చేస్తున్నారని... సముచిత స్థానం ఇవ్వడం



16లో..

## ఈవీఎంల తరలింపునకు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ప్రియాంక గౌతమ్**

## తెలంగాణ ఉద్యమకారులను చిత్రహింసలు పెట్టింది మీరు కాదా ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఇళ్లలో జొరబడి బలవంతంగా కండువాలు కప్పి ఫోటోలు వాట్స్ఆప్‌లలో పెట్టి మద్దతు తెలిపారు అని అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఖమ్మం నగరం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు కోడి లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోళ్ళపాడు ఛానల్‌లో అవినీతి జరిగింది అంటున్నారు. ఇన్నేళ్లు ఏమైంది నోరు ఎందుకని మూసుకుని ఉన్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఇప్పుడు అవినీతి జరిగింది అంటున్నారు. దమ్ముంటే నిరూపించాలన్నారు. గోళ్ళపాడు ఛానల్‌లో జరిగింది అవినీతి కాదు అభివృద్ధి అని అన్నారు. అభివృద్ధి జరిగింది అని ఒప్పుకోవడానికి మనసు రాక ఇలా నిందలు వేస్తే ప్రజలు నమ్మేస్తారు అని భావిస్తున్నారు అని అన్నారు. ప్రకాష్ నగర్‌కు కాంగ్రెస్ అభ్యర్థి గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఒక్కసారి అయన ప్రకాష్ నగర్ వచ్చాడా చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న 9ఏళ్ల కాలంలో అనేక మార్లు ఇక్కడ ప్రజలను కలిసిన, ప్రతి కార్యక్రమానికి వచ్చా, వాళ్లు వచ్చారా ఏనాడైనా చెప్పాలన్నారు. కరోనా సమయంలో ప్రతి డివిజన్‌లో తిరిగి ప్రజల క్షేమ సమాచారం తెలుసుకుని, వాళ్లకు కావాల్సిన ఆక్సిజన్, రెమిడేసివర్ ఇంజెక్షన్లు, మందులు నిత్యావసర సరుకుల, ఐసియూలో బెడ్లు ఇలా అనేక పనులు చేశామన్నారు. ఆ సమయంలో నాకు రెండు సార్లు కరోనా వచ్చింది అయినా విశ్రమించకుండా ప్రజలను కంటికి రెప్పలాగ కాపాడుకున్నామన్నారు. ఖమ్మం నగరంలోని పేద ఇంటి ఆడబిడ్డల ఇంటికి 8700లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లీ కళ్యాణలక్ష్మి, షాధి ముభారక్ చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. చేసిన అభివృద్ధి మీ ముందే ఉంది మళ్లీ మమ్మల్నీ ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అందరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, పల్లా కిరణ్, తొట్టి ఎల్లయ్య, ముత్యాల వెంకయ్య, గజ్జెల నవీన్ తదితరులు ఉన్నారు.

## 'రాజు'గారు చెప్పినా కుదరని రాజీ...

(మొదటి పేజీ తరువాయి..)

లేదంటూ..." కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లు అసమ్మతిగా తయారయ్యారు. అయితే 'రాజు'గారు చెప్పినట్లే అసమ్మతి తయారైందా... రాజుగారి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందా.. తెరవెనుక ఆయనే ఉండి నడిపిస్తున్నాడా అంటూ ప్రస్తుత పరిస్థితులు చెప్పకనే చెప్తున్నాయి. ఎన్నికల వేళ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ జన ఆశీర్వాద సభకు ముందే కారు పార్టీలో కుదుపులు మొదలయ్యాయి. వనమా నమ్మిన బంటుగా పేరున్న సీనియర్ నాయకుడు కాసుల వెంకట్ కారు పార్టీలో తిరుగుబావుటా ఎగురవేసి రాజకీయ చిచ్చు రాజేశారని తెలుస్తోంది. అప్పటి నుంచి ఆ చిచ్చు కాస్తా బీఆర్ఎస్ పార్టీలోకి అసంతృప్తి నేతల రూపంలో కార్చిచ్చులా పార్టీలో విస్తరిస్తూ పోతోంది. అసలు ఎలాంటి గ్రూపులు లేవని, తామంతా కలిసే ఉన్నామని చెప్పే బీఆర్ఎస్ పార్టీలో తాజాగా గ్రూపు రాజకీయాలు బయట పడటంతో అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అంతా సజావుగా సాగుతుంది అనుకుంటున్న సమయంలో అసమ్మతి సెగలు రాజేస్తుంది. దీంతో కారు పార్టీ ఒక్కసారిగా కుదుపులకు గురవోతంది. గూడెం రాజకీయాలతో ఇంచార్జిలు సైతం విస్తుపోతున్నారు. ఎవరికి సర్ది చెప్పాలో తెలియక తలపట్టుకుంటున్నారు. ఎలా అసమనమతి గళాలను బుజ్జగించాలో తలెఇయక తికమక పడుతున్నట్లు సమాచారం. అధిష్టానం ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చలేక నేతలను బుజ్జగించి లేక బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. నేతల మధ్య రాజుకున్న విబేధాలు, అంతర్గత కుమ్ములాటలతో అధికార పార్టీలో అలజడి రేపుతోంది.

**- 'రాజు'గారు చెప్పినా కుదరని రాజీ...**

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నాం... పార్టీ అధినాయకత్వం ఏం చెప్తే అది చేస్తూనే ఉన్నాం... ఎప్పుడు కబురు పెడితే అప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వాళ్లం.. ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండే మమ్మల్ని... అధికార పార్టీ కౌన్సిలర్లు అయిన మాకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదు... తగిన న్యాయం చేయాలని, తమ డిమాండ్లను నెరవేరిస్తే పార్టీలో ఉంటామని లేదంటే కారు దిగుతామని పట్టుబడినట్లు సమాచారం. అడిగినంత ఇసేనతనే పార్టీలో కొనసాగుతామని లేదంటే పార్టీని వీడుతామని అల్టిమేటం జారీ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కౌన్సిలర్లు మొండికేయడంతో చేసేదేమీ లేక మధ్యవర్తులు రాయభారాలు నడుపుతున్నా కానీ వారంతా ససేమీరా అనే అంటున్నారు. ఎమ్మెల్యే, కౌన్సిలర్ల మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న పార్టీ పెద్దలు నయానా భయానా అసమ్మతి నేతలను బుజ్జగించే ప్రయత్నాలు కొనేసాగుతున్నాయి. అయినా చర్చలు కొలిక్కి రావడం లేదంటూ విశ్వసనీయ సమాచారం. పార్టీలో అసమ్మతి చాపకింద నీరులా పారుతోంది. కౌన్సిలర్లు నేతల మాటలకంటే నోట్ల మూటలవైపే మొగ్గు చూపుతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం 25 మంది కౌన్సిలర్లు పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికల సమయానికి అధికార పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో అని పార్టీ పెద్దలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. అయితే కౌన్సిలర్లకు లక్షల్లో, సర్పంచ్‌లకు వేలల్లో ముట్టజెప్పేందుకు పెద్దలు చూస్తున్నారు. అయినా కానీ తమ మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తేనే మేం ఎలా పనిచేస్తామంటూ చెప్పకనే చెప్తున్నారు.

**- తిరుగుబాటు కౌన్సిలర్లకు లక్షలు... సర్పంచ్‌లకు వేలు**

కొత్తగూడెం గడ్డపై కాలుపెట్టిన నాయకుడు నిర్వహణ బాధ్యతలు చేపడతానని చెప్పి గొడవలు పెట్టి ఇప్పుడు రాజీ కుదుర్చే ప్రయత్నం చేస్తున్నట్లు పైపైన కలరింగ్ ఇస్తున్నారు. ఎందుకంటే దగ్గరుండి అసమ్మతిగా మారిన కౌన్సిలర్లు, నాయకులతో మూడు గంటలు భేటీ అయిన తర్వాత కూడా మరలా అందరూ తిరుగుబాటు చేయడం, మరలా కొత్త పాటే పాడటం వెనుక ఆంతర్యం, అసలు వీరంతా ఎందుకు ఇలా తిరగబడటానికి కారణం ఇదే అయి ఉంటుందని, ఆ నాయకుడే వెనుక ఉండి నడిపిస్తున్నాడంటూ పలువురు చెప్తున్నారు. అయితే తిరుగుబాటు చేస్తున్న కౌన్సిలర్లు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, సర్పంచ్‌లకు రూ.70 వేలు, ఎంపీటీసీలకు రూ.లక్ష వరకు ఆఫర్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినా కానీ వారంతా మరలా కారు దిగుతామని, తమ డిమాండ్లు పరిష్కరించాలని ఒత్తిడి చేయడం వెనుక హస్తం ఆ నాయకుడిదే ఉన్నట్లు అవగతమవుతోంది. అయితే తాను ఏం తెలియని అమాయకుడిగా తెరవెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్నాడంటూ, అసలు అతని పన్నాగం ఏంటి... కొత్తగూడెం నుంచి టిక్కెట్ ఆశిస్తున్నాడా లేదా... ప్రస్తుత ఎమ్మెల్యేను గద్దె దించి ఆ స్థానంలో తాను రావాలని చూస్తున్నాడా అనేదే అర్థం కావడం లేదు. సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు అందరూ పార్టీ మారేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.


**- అసమ్మతిని రాజేస్తుంది ఎవరు**

అసలు గూడెం రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నుంచి ఎన్నడూ లేని విధంగా అససమ్మతి వర్గం ఈసారి ఎన్నికల ముందు బయల్దేరడానికి కారణాలు ఏంటి... కొత్తగా జిల్లాకు నియమితులైన ఎన్నికల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన పెద్దలు ఇందుకు కారణమా.? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అసలు పార్టీలో ఎన్నో ఒడిదుడుకులు... పార్టీలో ఉన్న వారి కంటే ఇతర పార్టీ నుంచి వచ్చిన వారే చాలా మంది ఉన్నారు... అయినా కానీ అందరి మధ్య సఖ్యత బాగానే ఉంటుంది. అందరూ కలిసికట్టుగా పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకునే వారు. ఎన్నడూ ఎవరు కనీవినీ ఎరుగని 25 మంది కౌన్సిలర్లు ఒకేసారి తిరుగబాటు చేయడం ఏంటి... వారికి పార్టీలో నచ్చకపోతే ఇన్ని సంవత్సరాలు ఎలా ఉంటారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన పార్టీ పెద్దలు పార్టీలో ఉన్న అందరినీ చెల్లాచెదురు చేసి మరలా తామే రాజీ కుదుర్చుతున్నామని చెప్పడం వెనుక అసలు కారణాలు ఏంటో ఇంకా తెలియరాలేదు. ఏదో ఆశించే ఇలా చేస్తున్నారంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి పెద్ద దిక్కులా ఉండా ఎన్నికల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతానని చెప్పిన వారే గొడవలు కారణమవుతున్నారంటూ కార్యకర్తలు, నాయకులు చెప్పకనే చెప్తున్నారు.

## జనసేన పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకూ బీమా కిట్లను అందజేస్తూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రానికి జనసేన పార్టీ అవసరం తప్పనిసరని, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నిజాయితీ నిబద్ధతను జనాలకు వివరిస్తూ ముందుకు సాగుతున్న వైధానాన్ని జనసేన పార్టీ పినపాక నియోజకవర్గ కో.కన్వీనర్ కొసనా అంకబాబు వివరించారు. రెండు మూడు రోజుల్లో



మండల మరియు బూత్ కమిటీలను ప్రకటించనున్నామని ఆయన తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, లక్ష్మణ్, హేమలత, హంపి, జయరాం, జనసైనికులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అరాచక పాలన

(మొదటి పేజీ తరువాయి..)

నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మంలోని 14వ డివిజన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడైనా ప్రజలు కోరుకునే పాలన ఇవ్వాలి కానీ బెదిరించి అదిరించి పాలన చేయకూడదన్నారు. ఇది ఎల్లకాలం సాగదని తెలిపారు. అలాగే ఖమ్మంలో అధికార పార్టీ అరాచక పాలనపై ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు ఉందన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి అధికార బీఆర్ఎస్ పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పొంగులేటి, పువ్వాడ ఇద్దరూ కార్పొరేట్ రాజకీయ నాయకులే

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల కోలాహాలం నెలకొందని, మాదే గెలుపంటే మాదే గెలుపని ప్రధాన పార్టీలను రెండు తీవ్రంగా పోటీ పడుతూ ఆరోపణలు, ప్రత్యారోపణలతో జనాలను గందరగోళానికి గురి చేస్తున్నారని, మాయమాటలు అమలుకు వీలు కానీ హామీలను మేనిఫెస్టో తయారు చేసి ఒకరికి మించి మరొకరు ఉచితాలను ఇస్తామంటూ పోటీ పడుతున్నారని, చిత్తశుద్ధి లేని హామీలతో మరో మారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో నేటికి ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదనాన్నరు. 18 సార్లు ప్రతి ఐదేళ్లకు ఒకసారి పౌరులు తమ బ్రతుకులు మార్పుకోసం ఓట్లల్లో పాల్గొంటూనే ఉన్నారని, ఈ దేశంలో పాలకులు సామాన్యుడి బ్రతుకుల్లో ఎలాంటి మార్పులు చేయకపోగా పెట్టుబడిదారులు, కార్పొరేట్ లీడర్‌లు, భూస్వాముల ఆదాయం మాత్రం గణనీయంగా పెంచేందుకు చట్టాలను తయారు చేశారని, రైతులు కూలీలుగా, మధ్య తరగతి వారు పేదలుగా మారి ఉన్న ఊర్లను విడిచి పట్టణాలకు వలసలు పోయి కూలీలుగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక పక్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇంకో పక్క పువ్వాడ అజయ్‌లు అధికార పార్టీ నుంచి ఒకరు, ప్రతి పక్ష పార్టీ నుండి మరొకరు తమ ఏజెంట్లను గెలిపించుకునేందుకు పోటీ పడుతున్నారని, నిజానికి ఇద్దరూ ఒక్కటేనని, వారి ప్రయోజనాలు కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చినవారేనని, రాజకీయ అండదండలతో అడ్డూ అదుపు లేకుండా దోపిడి కొనసాగించుకునేందుకే వారి తాపత్రయం, అక్రమ మార్గంలో వేల కోట్లు సంపాదించి ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ప్రస్తుతం వారి దోపిడి మూడు పువ్వులు, ఆరు కాయలు కావాలంటే అధికారం అవసరం అని, అధికారం కోసం జిల్లాల్లో వేల కోట్లు ఓటర్లకు పంచేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని, అవినీతి డబ్బుతో అందలం ఎక్కేందుకు అధికారం చేజిక్కించుకునేందుకు కత్తులు దూసుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు పార్టీలు వారి కార్పొరేట్ రాజకీయ నాయకులు జిల్లాలో ఆదిపత్యం కోసం ఎదురుచూస్తున్నవారేనని, వేల కోట్లు ఖర్చు చేసి ఓట్లను కొనుగోలు చేసేవారేనని, రెండు పార్టీల్లో ఏ అభ్యర్థి ఎక్కడి నుండి గెలిచినా పొంగులేటి ప్రయోజనాల్లో, పువ్వాడ ప్రయోజనాలనో కాపాడేందుకు ఉపయోగపడతారే తప్ప పేదల ప్రయోజనాల కోసం పనిచేస్తారనకోవడం కలేనని, ప్రజలు ఆలోచించాలని ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు. బూటకపు ఎన్నికల మూలంగా ఎలాంటి ఉపయోగం లేదని ప్రజలు గమనించాలని, పోరాడి హక్కులు సాధించుకోవాలే తప్ప ఈ ఓట్లతో సీట్లతో ఎలాంటి ఉపయోగం ఉండదని దొంగ ఓట్ల, దొంగ నోట్ల రాజ్యానికి బుద్ధి చెప్పాలంటే ఈ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

## ముత్యాలమ్మతల్లి దేవస్థానంలో పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని, అమ్మవారికి ఇష్టమైన మంగళవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుము మ్మగూడెం వాస్తవ్యులు కర్రి సురేష్‌కుమార్, దుర్గాదేవి దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అలాగే వారి కుమార్తె నిహారిక పేరున దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా పర్వదినం సందర్భంగా భక్తులు దేవాలయానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ: మదన్‌లాల్



*వైరా రూరల్, అక్టోబర్24,ప్రభాతవార్త:*
వైరా మండలంలోని ఖానాపురం, రెబ్బవరం గ్రామాల్లో సోమవారం జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ పర్యటించాడు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున మదన్‌లాల్‌కు స్వాగతం పలికారు. గ్రామంలో రెండు చోట్ల జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మదన్‌లాల్ కోలాటం ఆడారు. ఈ సందర్భంగా ఆలయంలో మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు బతుకమ్మ పండుగ అని అన్నారు. అనంతరం వైరాలోని మహాలక్ష్మి దేవిని సందర్శించుకున్నారు. ఆ దేవి చల్లని దీవెనలు అందరికి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మహాలక్ష్మి దేవాలయం చైర్మన్ శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, మోరంపూడి ప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, కిలారి శ్రీనివారావు, మేదరమెట్ల రాము, దేవరాజు, ఏడుకొండలు, నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవరినత, మూల దుర్గా, సింగారపు నరేష్, మణిదీప్, ఏలూరి నర్సింహారావు, గోరంట్ల చందు, నారపోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా, జెండావిష్కరణ సంబురాలు

*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*



జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నానంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగ సోమవారం రావడంతో ప్రజలు ఆలయాల్లో శివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆనవాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం ప్రతి యేటా ఆనవాయితీగా ఇది 10వసారి గార్ల మేజర్ గ్రామపంచాయితీ ప్రధమ పౌరుడుగా అజ్మీర బన్సిలాల్ ఉపసర్పంచ్, పాలకమండలి సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. సర్పంచ్ బన్సిలాల్ పద్మావతి దంపతులు తొలుత గ్రామపంచాయితీ కార్యాలయం నుండి పాలకమండలి, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళాతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధిపార్కు చేరుకొని అచట నుండి జెండా బజారులోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్బంగా సర్పంచ్ బన్సిలాల్, ప్రముఖులు బూడిద అరుణ్‌గౌడ్, వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబందిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మతసమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో ఆటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరావు, మండల పంచాయితీ అధికారి, కార్యదర్శి కుమారస్వామి, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, సూత్రపు రాజుయాదవ్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జంపాల వెంకన్న, మురళి తారక రామారావు, యాకూబ్‌పాష, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్ సిబ్బంది కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, బూడిద అరుణ్‌గౌడ్, కందునూరి ఉపేందర్, తాళ్ళూరి శ్రీను, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలకనర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మీ, గ్రామ ప్రజలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి ఘన సన్మానం



*కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో మండల స్థాయిలో టాఫర్లుగా నిలిచిన విద్యార్థిని నూనవత్ నవ్యకు పదివేల రూపాయలు, బాణోత్ హారిక కు ఐదు వేల రూపాయల నగదును ప్రోత్సాహకం మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జాజిరి గిరిధర్ సింగ్ మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో రానున్న కాలంలో సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.అదేవిధంగా నూతనంగా కోల్ ఇండియా కంపెనీలో అసిసెంట్ మేనేజర్ గా ఉద్యోగం పొందిన బాదావత్ రాజేష్ కు, ఎన్పీడీసీఎల్ లో జేఎల్ఎంగా క్రమబద్ధీకరణ పొందిన బాదావత్ చందర్‌లకు అసోసియేషన్ సభ్యత్వాన్ని అందించి వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ శ్రీను, రాందాస్,శ్రీను, భద్రు, హరిదాసు, ఉపేందర్, చందర్ , రాజేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

*కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ఏఎన్ఎం ఎస్.రమాదేవి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సహకంగా ప్లేట్లను పంపిణీ చేశారు.తొమ్మిది రోజుల పాటు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో కోలాహలంగా నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్న మహిళలకు ప్లేట్లను పంపిణీ చేశారు.మన సాంస్కృతి, సాంప్రదాయంను చాటి చెప్పేందుకు బతుకమ్మ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయి అని మంగళవారం అన్నారు.కాగా ప్రోత్సాహక బహుమతులు అందించిన ఏఎన్ఎం కు మహిళలు,గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా విజయదశమి వేడుకలు


*కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో ప్రజలు విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో మంగళవారం జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని రామకృష్ణాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ,రోజున మహిషాసుర మర్ధని దేవి అలంకారంతో అమ్మవారు దర్శనం ఇచ్చారు.అవతారాల్లో మహిషాసుర మర్దిని అవతారం మహా ఉగ్రరూపంగా భవిస్తారు.ఈ సందర్భంగా దేవుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అదే విధంగా ప్రాంగణంలో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు.ప్రముఖ వేదాంతి మహంకాళి రాజశేఖర్ నేతృత్వంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 15 మంది భవాని మాల ధరించిన యువకులు, గ్రామస్తులు వేడుకల్లో విరివిగా పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో పడి వృద్దుడు మృతి



*కారేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :*
వ్యవసాయ బావిలోన పడి వృద్దుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. ఈ సందర్బంగా పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... మండల పరిధిలోని విశ్వఆథపల్లి గ్రామానికి చెందిన ఏనుగు జోగయ్య (60) తన భార్య కలమ్మతో కలిసి మేకలు మేపేందుకు గ్రామ శివారుకు వెళ్ళారు. మధ్యాహ్నాం భోజనం చేసిన జోగయ్య త్రాగునీటి కోసం బావిలోకి దిగాడు. ప్రమాదవశాత్తు కాలు జారడంతో నీళ్ళలో గల్లతయ్యాడు. జోగయ్య భార్య కళమ్మ గ్రామస్తులకు సమాచారం అందజేయడంతో స్దానికులు ఇల్లందు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. సంఘటన స్దలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది నీళ్ళలో గల్లంతైన మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య కళమ్మ ఫిర్యాదుతో ఎస్స పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వాహన తనిఖీలో రూ.2లక్షలు స్వాధీనం

*కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన ముత్యం రామకృష్ణ వద్ద రూ.2లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ మంగళవారం తెలిపారు.పోలీస్ సిబ్బందితో ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో వెళ్లుతున్న రామకృష్ణ వద్ద ఉన్న రూ.2లక్షలను స్వాధీనం చేసుకున్నారు.అందుకు సంబంధించి తగిన ఆధారాలను చూపించాలని కోరారు.ఈ విషయమై జిల్లా అధికారులకు సమాచారం అందించారు. ఆధారాలు చూపించని ఎడల డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో రూ.50వేలు నగదు కన్నా ఎవ్వరు అదనంగా నగదును కలిగి ప్రయాణించవద్దు అన్నారు.అదనపు నగదును కలిగి ఉండటం వల్లనే వాటిని స్వాధీనం చేసుకొని జిల్లా అధికారులకు సమాచారం అందించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



*కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ సారథ్యంలో పోలీసులు పూజలు నిర్వహించారు.విజయదశమి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఆయుధ పూజను కూడా నిర్వహించడం జరిగింది. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ రోజు పూజలు నిర్వహించడం జరిగింది.పూజారి సంకా సాంబశివరావు, హెడ్ కానిస్టేబుల్ జడల రవి,రైటర్ కె.ఉపేందర్,కానిస్టేబుళ్లు జి.సీతారాములు,అంజి,బ్లూ కోర్టు కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఏపీఆర్‌పీఏ ఉపాధ్యక్ష, కార్యవర్గ సభ్యుడి ఏకగ్రీవ ఎన్నిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :





ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఇటీవల కాలంలో ఖాళీలు ఏర్పడిన, ప్రమోషన్‌పై వెళ్ళిన వారి పోస్టులలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎస్.రాజబాబు, కార్యవర్గ సభ్యులుగా బీ.రాజులను మంగళశారం డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధ్బంగా ఎస్.రాజబాబు, బీ.రాజు మాట్లాడుతూ .. సంఘం నాయమాలను అనుసరించి సంఘ కార్యక్రమాలలో విస్తృతంగా తిరిగి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, డివిజన్ నాయకత్వానికి, ఆల్‌పెన్షనర్స్ సభ్యులందరికి తమకు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రధానికి పూజ చేసిన నాయకులు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



విజయదశమి పర్వదినం సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార రథానికి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల శ్రీకనకదుర్గ అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రచార రథ పూజా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పాదెం యమునారావు, మాగపూరాజు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్యరాజ్యసమితి దినోత్సవం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో జికెఫ్ అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థవారు సోంపల్లి గ్రామంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి యొక్క దినోత్సవం దాని యొక్క విశిష్టతను తెలియజేస్తూ మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా బేగం, లలిత, సరస్వతి, సౌమ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి వేడుకలల్లో పాల్గొన్న ఉప సర్పంచ్ దంపతులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని అమ్మవారి దేవాలయంలో ఉపసర్పంచ్ యడమకంటి ర్యూస్నీలక్ష్మి, శివారెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శమీపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో వేదపండితులు నిర్వహించిన ఆయుధ పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఉప సర్పంచ్ ర్యూస్నీలక్ష్మి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని, మంచి విజయాలు సిద్ధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి, అప్పిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యడమకంటి సుధాకర్‌రెడ్డి, కోట కృష్ణారెడ్డి, కోట జయరాజు, దారా దీనేష్ తదితరులు పాల్గొన్నారు.



## పూజితకి కాంగ్రెస్ నాయకుల చేయూత

చర్ల, ప్రభాతవార్త:

ఆర్ కొత్తగూడెం గ్రామంకి చెందిన ఆకుల పూజిత గత కొంతకాలంగా చాలా అరుదైన వ్యాధితో బాధపడుతుంది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చేమలమర్రి మురళీకృష్ణ, చీమకుర్తి వీరభద్రం వెంటనే చలించిపోయారు. తక్షణ సహాయం కింద ఇద్దరు చెరో 10వేల రూపాయలు వేసి మొత్తం 20వేల రూపాయల ఆమెకి అందజేశారు. వివరాలలోకి వెలితే పూజిత డిగ్రీ వరకు చదువుకుంది. కానీ అనుకొని వ్యాధి భారీనా పడడం వల్ల చదువుని అక్కడితో ఆపేసి ఎంటి వద్దనే ఉంటుంది పలుసార్లు డాక్టర్స్‌నీ సంప్రదించగా ఆ వ్యాధి పేరు టకాయస్ అరిటైటిస్‌గా గుర్తించారు. అది చాలా అరుదైన వ్యాధిగా వెద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఉంది. కేవలం మందులకు నెలకు రూ.15వేల వరకు అవతుందని పూజిత తెలిపింది. ఎవరైన దాతలు ఉంటే ఆదుకోవాలి ఆ కుటుంబ కోరింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లి విద్యాసాగర్, బాలు, సతీష్ పెద్దిరెడ్డి, సుధాకర్, సంతోష్, భద్రయ్య, రమేష్, కోటేశ్వరరావు, శ్రీకాంత్ సమ్మయ్య, విజయ్, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

### -కేసు నమోదు చేసిన పోలీసులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం కొత్తపేట కాలనీకు చెందిన ముత్యాల సాయి జ్యోతి (భర్త పేరుదుర్గాప్రసాద్) అనే 32 సంవత్సరాలు కలిగిన మహిళ గత వారం తన భర్త ఊరు అయిన చర్ల నుండి తన కూతురుతో కలిసి గత వారం రోజులు క్రితం కొత్తపేటలోని తన పుట్టింటికి వచ్చి ఇక్కడ నుండి మరలా సోమవారం ఉదయం తిరిగి తన భర్త ఊరుకు వెళ్తున్న అని చెప్పి తన కూతురుతో ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి తన కూతురు వాళ్ల భర్త ఊరిలో వెళ్ళలేదని, మా బంధువుల ఇళ్ళకు వెళ్ళలేదని తన కూతురు ఎక్కడ కనపడడం లేదని కొత్తపేటకు చెందిన దిరిసాల రమాదేవి భద్రాచలం టౌన్ పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పండుగ పూట విషాదం

తరిగొప్పుల, అక్టోబరు 24 ప్రభాతవార్త :



అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె పండుగ పూట అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన ఆకుల నాగరాజు-రాధిక దంపతుల ఏకైక కుమార్తె రిత్విక(4) సోమవారం దసర పండుగ సందర్భంగా కరీంనగర్ జిల్లా అన్నారంగా గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లిందని, ఈసందర్భంగా అందరువనిలో నిమగ్నమై ఉండగా బాలిక ఆడుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి మృతిచెందింది. పండుగ పూట ఒక్కగానొక్క కుమార్తె నీటిగుంతలో పడి మృతిచెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

జనగామ, అక్టోబరు 24 ప్రభాతవార్త :



దసరా ఉత్సవాలలో భాగంగా లింగాలఘణపురం మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పురోహితుడు అవ్వారు ఉమానాథ్‌శర్మ ఆయుధ పూజ, వాహనాలపూజ, శమీవృక్షానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా కాల్చి సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగలో మహిళలకు బహుమతుల ప్రధానం

రఘునాథపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త :

మండలంలోని మండేలగూడెం గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎంపికైన ఆకర్షణీయమైన బతుకమ్మలకు పొన్నాల వీరమ్మ మనుమడు పొన్నాల సంధ్య నాగరాజు దంపతులు పొన్నాల ప్రతాప్ చేతులమీదుగా సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ఆరే యాదలక్ష్మీ, గాదె సిద్దెంకి, వసంత, చిలుపూరి లలిత, గనిపాక కవి,త పల్లపు అంజమ్మ, ద్వితీయ బహుమతులను ద్యాగల లత, గాదె సిద్దెంకి కవిత, చిలూపూరి కావేరి, బోనాసి రేణుక, పల్లపు లాస్య, తృతీయ బహుమతిని పరిశ రజిత, ఆకుల చంద్రకళ, పొనగంటి ఇందిర, పల్లపు మమత గెలుచుకున్నారు. అలాగే బతుకమ్మ పాటలు పాడినవారు కొట్టె వెంకటమ్మ, ద్యాగల మల్లమ్మ, ద్యాగల సరోజన, మడుపు దేవేంద్ర, బోనాసి అరుణ, పల్లపు చంద్రమ్మ గెలుచుకున్నారు. పొన్నాల నాగరాజు కుటుంబానికి గ్రామసర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుప్పాల వేణుకుమార్, గాజుల వెంకటేశ్వర్లు, పుప్పాల వేణుకుమార్, ఆకుల వినోద్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా దసరా పర్వదిన వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను జనగామ జిల్లాప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆలయాలలో వాడ వాడన పెద్దలు పూజారుల సమక్షంలో శమీ పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచుకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అదేవిధంగా జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ సీతారాం, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం సందర్భంగా రావణాసుర దహనం కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ కమిటీచైర్మన్ బాల్దె సిద్దిలింగం, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభ్యర్థి పేరు ప్రకటించక ముందే ప్రచార రథం సిద్ధం

### గడీలో ముస్తాబై ఉన్న కాంగ్రెస్ రథం

*ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్*

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మెదటి విడత అభ్యర్థుల్లో మానుకోట పేరులేదు. రెండవ విడతకు సంబందించి ఇంకాపేర్లు ప్రకటించలేదు. కాని అదిష్టానం నుండి ఏమైనా స్పష్టమైన హామీ ఏమైనా లబించిందో ఏమోగాని డాక్టర్ మురళీనాయక్ ముందుగానే ఎన్నికల ప్రచార రథంను సిద్దంచేసి ఉంచాడు. ప్రస్తుతం అ రథం కాంగ్రెస్ పార్టీ జిల్లాఅద్యక్షుడి గడీలో అన్నిహంగులతో సిద్దంగా ఉంది . ఈ ప్రచార రథంపై కాంగ్రెస్ పార్టీ జాతీయఅద్యక్షులు ఖర్గే తర్వాత అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్, రాహుల్ గాంది, రేవంత్ రెడ్డి , శ్రీదర్‌బాబు, అంజన్‌కుమార్ యాదవ్, డాక్టర్ ఉమామురళీనాయక్, వేంనరేందర్‌రెడ్డి, భరత్‌చందర్‌రెడ్డి వాళ్ల పోటోలు మాత్రమే కన్పిస్తున్నాయి. అయితే మానుకోట సీటుకోసం ముగ్గురు మెదటినుండి పోటిపడుతు న్నారు. సర్వేలు అంటున్నారుగాని అదిష్టానం వద్దఎవ్వరి ఎక్కువ పలుకుబడి ఉంటే వారికే దక్కేఅవకాశమే ఉందనేఅబిప్రాయం కూడా కొంది కాంగ్రెస్ కార్యకర్తల నుండి వస్తున్నది. ఇచ్చిన నాడు ఇస్తిరి కాని అదిష్టానం అభ్యర్థి పేరు ప్రకటించక ముందే ఎలా తెలుసు టికెట్ మాకే వస్తుందని అంటే అదిష్టానం కూడా లీక్ చేస్తుందా అనేప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి. పేరు ప్రకటించమునుదే ఎలా ప్రచార రథాలను సిద్దంగా



ఉంచారు. అంటే ముందుగానే అదిష్టానమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉండటం వల్లనే రథాలను తయారు చేసి ప్రచారంకు సిద్దంగా ఉంచారుఅనే అబిప్రాయం వస్తుంది .మురళీనాయక్‌కు సీటు రావడంలో ప్రదాన భూమిక భరత్‌చందర్‌రెడ్డితే 2018లో కూడా మురళీనాయక్ సీటుకోసం తీవ్రంగా ప్రయత్నించి చివరిక్షణంలో చేజారి పోవడంతో, ఈ సారి అ తప్పిదం జరగకుండా ఉండటం కోసం అనాటి నుండే మానుకోట టికెట్ మురళీనాయక్‌కు ఇప్పించడం కోసం భరత్ చందర్ రెడ్డి తనశక్తినంత ఉపయోగించి సాదించాడనే ప్రచారం ఉంది. ఈసీటు కోసం ఇంకా తమ ప్రయత్నాలను విరమించని కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్, జాతీయఆ దివాసీ ఉపాద్యక్షులు రాష్ట్ర అదికార ప్రతినిది బెల్లయ్యనాయక్‌లకు అవకాశం లేనట్లుగానే కన్పిస్తుంది. అయితే బలరాంనాయక్ మాత్రం ఇంకా ఈసీటు కోసం మొండిపట్టు పడుతూనే ఉన్నాడు. అదిష్టానం వద్ద బలరాంనాయక్‌కు మంచి గుర్తింపే ఉంది తనకే సీటు గ్యారంటి అనుకుంటే చేజారి పోతుండటంతో అయ్యోమయ్యానికి గురైన బలరాంను అదిష్టాం యంపి ఇస్తామని చెప్పి బుజ్జగిస్తుందా? లేదంటే నీ ఇష్టమని చెప్పి చేతులు దులుపు కుంటుందా లేదంటే బలరాంవైపే మొగ్గుచూపి సీటు ఇస్తుందా అనేది ఒకటి రెండు రోజుల్లో తేలనుంది. మరోనేత బెల్లయ్యనాయక్‌కు కూడా లంబాడి గిరిజనుల్లో మంచి పట్టుఉంది లంబాడి హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అద్యక్షుడు తండాలను పంచాయితీలుగా చేపట్టాలని నినాదం ఇవ్వడమేగాక ప్రతి తండాను తిరగటం భారి ఉద్యమం చేసిన చరిత్ర. అదే విదంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌లో గుర్తింపు పొందిన వ్యక్తి రాహుల్ జోడో యాత్రలో తెలంగాణ నుండి పూర్తిగా అ యాత్రలో పాల్గొన్న ఏకైన వ్యక్తి కూడా బెల్లయ్యనాయక్, రాహుల్ వద్ద గుర్తింపు ఉంది ఇలాంటి నేతకు యంపి టికెట్ లేదా మరో నామినేటెడ్ పోస్టు ఇస్తామని చెప్పి ఒపిస్తారా లేదంటే వీడినా ఇబ్బందిలేదనే దోరణిలో అదిష్టానం ఉంటుందో లేదో చూడాలి. ఈ ఇద్దరు పార్టీ కోసం టికెట్ రాకున్నాపెద్ద మనస్సు చేసుకుని అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తారో లేదో చూడాలి. కాని మొదట్లో ఉత్కంఠం అనుకున్నప్పటికి 15 రోజులుగా మురళీనాయక్‌కే టికెట్ వస్తుందనే ప్రచారం మాత్రం ప్రజల్లోకి వెళ్లింది దానికి అనుగుణంగానే ప్రచారరథాలు కూడా సిద్దంగా ఉన్నాయి.

# తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ అభయహస్తం

### -కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్ని అమలు చేస్తాం

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం లాంటిదని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం తన స్వంత గ్రామమైన మండలంలోని సోమ్లాతం డాలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటి పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంత రం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరు ధైర్యంగా ఉండి కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని పార్టీ



నాయకులకు సూచించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా రూ.2500 చెల్లిస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులకు, కౌలురైతులకు రూ.15వేలు అందిస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు రూ.500బోనస్ అందజేస్తామన్నారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామ న్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటిస్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయిస్తామన్నారు. ఉద్యమకారులకు 250చ.గజాల ఇంటిస్థలం కేటాయిస్తామన్నారు. యువ వికాసం పథకంలో భాగంగా విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు అందజేసి ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నెషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం ద్వారా రూ.4వేల పెన్షన్ అందించి, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యభీమా కల్పిస్తామన్నారు. ఈ పథకాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్‌రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, నాయకులు భూక్య మంగ్యానాయక్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఉమ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎంపిటిసి రాంచందర్, సర్పంచ్ బాలాజీనాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకన్న, అశోక్, సారిరామ్, విష్ణు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నగేష్

*గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:*



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గోపాలపురం గ్రామానికి చెందిన గోను నగేష్‌ను నియమిస్తు రాష్ట్రయువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఉపాధ్యక్షులు పోరిక సాయిశంకర్, ఇల్లం దు నియోజకవర్గ అధ్యక్షులు పత్రాన్ని జారిచేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ తెలిపారు. మంగళవారం నియామకపత్రాన్ని ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం,లతో కలిసి నగేష్‌కు అందజేశారు. నగేష్ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఎంపికచేసిన రాష్ట్రయువజన అధ్యక్షులు, కమిటికి, సహకరించిన సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రావూరి వెంకట్రామయ్య, సీనియర్ నాయకులు, పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరాంయాదవ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి వెంకట్‌లాల్, శంషాద్‌బేగం,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, దీకొండరాము, రమణ, నానిగౌడ్, తదితరులున్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

*గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:*

నవంబర్1న ఇల్లందు పట్టణంలో జరిగే ప్రజా ఆశీర్వాద మహసభకు ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొంటారని మండలం నుండి వేలాధి తరలి సభను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజా ఆశీర్వాద సభకు మండలంలో అన్ని గ్రామాల నుండి 10వేలకుపైగా జనసమీకరణ గూర్చి అభిప్రాయాలను వర్చించడం జరిగిందని పెర్కొన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ ఈనెల26న మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని తెలిపారు. బాలాజీతండా పంచాయితీ, శేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్నబంజరాతండా పంచాయితీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలవనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకమిటి జిల్లా ఉపాధ్యక్షులు మందనపు భాస్కర్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, కోట ఉత్తరయ్య, పులిచింతల వీరారెడ్డి, తోట కొండల్‌రావు, మాళోత్ బస్సిలాల్, వెనిగళ్ల వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, షఫి, పల్లెబోయిన లింగయ్య,, ఉమేష్, తాళ్ళూరి శ్రీనివా స్, గంధసరి వీరన్న, వంగూరి అనిల్, సంగిశెట్టి ప్రభాకర్, ధరావత్ మంగ్యా, దూదపంగు ప్రవీణ్, మల్లెలసాయి, మునగాల లోకేష్, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# మధిర



ఫొటోఉంది : బోనకల్ 01

నేడు జక్కా సంస్మరణ సభ

పాల్గొననున్న పలువురు రాజకీయ ప్రముఖులు

బోనకల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన సంస్మరణ సభ ముష్టికుంట్లలో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అతిథులుగా మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, టిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, గీత పనివారల సంఘం రాష్ట్ర కోశాధికారి బొమ్మగాని ధర్మభిక్షం, తదితరులు పాల్గొననున్నారు. పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు, నాగభూషణం అభిమానులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో గ్రామీణ వైద్యుడు కన్నుమూత

*గార్ల, అక్టోబర్24 ప్రభాతవార్త:*



కిడ్నికి సంబందించిన వ్యాదితో అనారోగ్యానికి గురై సీనియర్ గ్రామీణ వైద్యుడు మృతిచెందిన విషాదసం ఘటన మండల కేంద్రంలో సోమవా రం జరిగింది. కుటుంబసభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కడపజిల్లా నుండి వలసవచ్చి మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో సాయి క్లీనిక్ పేరుతో గత 20సంవత్స రాలుగా ప్రదమచికిత్స తో ప్రజలకు సేవలందించారు. గతకొంత కాలంగా కిడ్నికి సంబందించిన వ్యాధితో బాధపడుతు మహబూబాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించారని తెలిపారు. ఇతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పలు రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గ్రామీణ వైద్యుల అసోసియేషన్ జిల్లా, మండల నాయకులు, గ్రామీణ వైద్యులు, పలువురు ఎంఎస్‌రెడ్డి భౌతికకాయంనుసందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

## మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్, అక్టోబర్24, ప్రభాతవార్త*

రాష్ట్రంలో మాదిగల సమస్యల పరిష్కార సాధన లక్ష్యంగా నవంబర్ 5న తలపెట్టిన మాదిగల యుద్ధబేరి మహసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మాట్లాడుతూ.. రాబోయే శీతాకాల సమావేశంలో ఎస్సిల ఎబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగల యుద్ధబేరి సభకు రాష్ట్రంలోని మాదిగలందరు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. ఈ సమావేశంలో పులి శ్రీను, సందీప్, బాలకృష్ణ, రాధ, కుక్కల సుధ, రమ, రజిత, సంధ్య, నవీన్, కీర్తన, రవి, అశోక్ పాల్గొన్నారు.

## యాకుబ్ ఆశయాలను కొనసాగిస్తాం

*చిన్నగూడూరు/మహబూబాబాద్ రూరల్, అక్టోబర్24, ప్రభాతవార్త*

జిల్లాలోని చిన్నగూడూరు మండలా నికి చెందిన జంపాల యాకుబ్, వీరమ్మలకు తమ మనుమ రాలు, కరీంనగర్ జుడిషియల్ మాజిస్ట్రేట్ సివిల్ జడ్జి సరళరేఖ సోమవారం నివాళులు అర్పించారు. మా తాత అయిన యాకుబ్ బడుగు బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. గ్రామంలోని హైస్కూల్‌తో పాటురామాలయ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశా దని కొనియాడారు. మా తాత పేరు మీద కళామండపాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ రెండవ కుమార్తె యశోధ, కళావతి, శారద, కాదంబరి మనవళ్లు, మనవరాళ్లు పాల్గొన్నారు.






## విద్యానగర్‌లో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- ఓ అటవీశాఖ ఉన్నతాధికారి, నలుగురు అటవీశాఖ ఉద్యోగులు, నలుగురు ప్రముఖ వ్యాపారస్తులు పట్టివేత

చుంచుపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:

మండలంలోని విద్యానగర్‌కాలనీలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ అటవీశాఖ ఉన్నతాధికారి, నలుగురు అటవీశాఖ ఉద్యోగులు, నలుగురు ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది. విద్యానగర్‌కాలనీకి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ డివిజన్ ఆఫీస్ కొత్తగూడెంలో పనిచేస్తున్న ఆకారపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం సుజాతనగర్‌కు చెందిన వ్యాపారి వట్టిచెర్ల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంత్‌నగర్‌కు చెందిన అటవీశాఖ బీట్ ఆఫీసర్ సపావట్ పిచ్చయ్య, సుజాతనగర్‌కు చెందిన కొప్పుల వేణుకుమార్, కూరబోయిన శ్రీనివాసరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రామవరం రేంజ్‌కు చెందిన ధరావత్ బాలాజీ, చంద్రుగొండ మండలానికి చెందిన కాంట్రాక్టర్ ఆకారపు తిరుపతి రావు, శ్రీనగర్‌కాలనీకి చెందిన పెట్రోల్ బంక్ వ్యాపారి చక్క లక్ష్మణ్‌రావులు ఉన్నారు. వీరి వద్ద నుంచి రూ.82 వేల నగదుతో పాటు 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



పాల్వంచ నంచి బైక్‌పై కొత్తగూడెం వెళ్తుండగా అదుపు తప్పి ప్రధాన రహదారి పక్కన ఉన్న బాక్స్ ఆఫీస్ హోటల్ సమీపంలో ఆగిఉన్న టాటా ఏసీ ట్రాలీని ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న కొత్తగూడెం ఒడ్డురామవరం గ్రామానికి చెందిన గుగులోత్ ప్రసాద్ అనే వ్యక్తి తలకు, కాలుకు బలమైన రక్తపు గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు వారిని వైద్యం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కౌన్సిలర్ పార్టీ మారినా మేము బిఆర్ఎస్‌లో ఉంటాం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరినా మేము మాత్రం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతామని, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని ఆ వార్డుకు చెందిన నాయకులు వెల్లడించారు. 22వ వార్డు బిఆర్ఎస్ అద్యక్షులు కటుకోజ్వల రాజు అద్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించగా వార్డుకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ గారి నాయకత్వంలో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు కృషి చేస్తామని ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు బుర్ర కుమారస్వామి, బుర్ర సదానందం, చంద్రమౌళి, బాలాజీ, లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.




# అంబరాన్నంటిన దసరా సంబురాలు

- ఘనంగా షమీపూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా, అధికారులు

కొత్తగూడెం, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనం అయిన విజయదశమిపండుగను సోమవారం నాడు జిల్లా వాసులు వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా కలిసి వేడుకలు జరుపుకున్నారు. చిన్నాపెదానద అంతా కలిసి నూతన వస్త్రాలు ధరించుకొని ఆలయాల్లో ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు. దేవీ శరననవరాత్రి ఉతనసవాలు ముగిసిన సందర్భంగా చివరిరోజు అన్నదాన కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న గణేష్ టెంపుల్, ప్రగతినగర్ శివాలయం, రైటర్‌బస్తీ త్రిమాత ఆలయం, దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంతో పాటు రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ పట్టణం, మండలంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా మొర్రేడువాగు, రైటర్‌బస్తీ, రామవరం, రుద్రంపూర్, పెద్దమ్మతల్లి ఆలయం, పాల్వంచ ప్రాంతాల్లో రావణ సంహారం కార్యక్రమాన్ని ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఏరియా జీఎం శాలెంరాజు, డీఎస్పీ రెహమాన్, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొని రావణ వధ చేశారు. అందరినీ అబ్బుర పర్చేలా క్రాకర్స్ షో జరిగింది. ఈ సందర్భంగా వాహన పూజలు జరిగాయి.

## రమణన్న గెలుపు కోసం ప్రత్యేక పూజలు

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25



భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మరో మారు ఎంఎల్ఎగా గెలవాలని కోరుతూ పట్టణంలోని దుర్గామాత మండపంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం కేసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుతూ, అదే విధంగా గండ్ర వెంకటరమణారెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ పూజలు చేపట్టారు. భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలబెట్టిన ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మరో మారు విజయం సాధిస్తారని బుర్ర రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ రాకేష్, అజ్మీర అనిల్, అరుణ్ తదితరులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో దుర్గామాత నిమజ్జనం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్25

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో దుర్గామాత విగ్రహంను అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమంను చేపట్టారు. గ్రామంలో దుర్గామాత విగ్రహంను ప్రతిష్టించి నవరాత్రులు అమ్మవారిని కొలిచిన అనంతరం మంగళవారం కాళేశ్వరం గోదావరి నది తీరానికి నిమజ్జనంకు తరలించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని ఊరేగింపు చేస్తూ కోలాటాలతో ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గవైశ్య సంఘం నాయకులు సిరుప లక్ష్మినారాయణ, తోడుపునూరి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.



## చెడుపై మంచి విజయమే 'రావణవధ' : ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

చెడుపై మంచి గెలుపుకు సూచిగానే రావణ వధ కార్యక్రమం ద్వార ప్రజల్లోకి మంచిని తీసుకెళ్ళడం రావణ వధ ముఖ్యోద్దేశ్యమని ఎస్సై క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దుర్గామాత ముగింపు కార్యక్రమాల్లో బాగంగా రావణవధ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని మండల కేంద్రానికి జెడ్ కెటగిరి నిర్వాహకులు మొదటిసారి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకోగా తనివితీర వీక్షించారు, నిర్వాహకులను అభినందించారు. కాగ రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన స్థానిక ఎస్సై జితేందర్, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వాణిశ్రీనివాస్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహాభారతంలో విజయదశమి రోజున పాండవ యోధుడైన అర్జునుడు కౌరవులను ఓడించిన రోజును చూచిస్తుందని, అదే విదంగా ఇతిహాసంలో మాత్రం శ్రీరాముని



ధర్మపత్ని సీతాదేవిని రాక్షసరాజు రావణసూరుడు లంకకు ఎత్తుకెళ్ళిన క్రమంలో, శ్రీరాముడు రావణాసూరుడిని జయించి సీతాదేవని విడిపించిన రోజుగా చెప్పుకుంటామన్నారు. ఏది ఏమైనా చెడుపై ధర్మం గెలుస్తుందనే విజయదశమి రోజున నిర్వహించిన రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించిన జడ్ కెటగిరి యూత్ అసోసియేషన్‌ను అభనందిస్తున్నామన్నారు. అనంతరం దుర్గామతాను మండల కేంద్రంలో వీదులు గుండా యాత్రరథంపై ఊరెంగిపుగా బజనలు, నృత్యాలు, భక్తుల సందడితో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్యతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు, గ్రామప్రజలు, భక్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : చెడుపై మంచి సాధించిన విజయాన్నే విజయదశమిగా జరుపుకుంటామని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణవధ కార్యక్రమాన్ని కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్, ఇతరుల సహకారంలో ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై సతీష్, రజితారెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్ల నాగన్న, వార్డు సభ్యులు కిసాన్‌పరివార్ అధినేత భూపాల్‌నాయక్, మండల కోఆర్డీనేటర్ గణేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా

**- కొత్తగూడెం నియోజకవర్గ ప్రజానీకం నాకు దైవంతో సమానం**

**- ఎన్నికల ప్రచారంలో వనమా**

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త: ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని, నియోజకవర్గ ప్రజానీకం నాకు దైవంతో సమానమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చాతకొండ, హమాలనీకాలనీ, డ్రైవర్స్ కాలనీ, అంబేద్కర్ ఎస్సీ నగర్, సాటివారిగూడెంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు తనకు దైవంతో సమానం అని, తనను ఇంతటి వాడిని చేసిన వారి రుణం తీర్చుకోలేనిదని ఊపిరి ఉన్నంత వరకు వారికి సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను



వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో గత ఐదు ఏళ్లలో 3 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, బత్తుల వీరయ్య, స్థానిక ప్రజాప్రతినిధి సుందర్‌లు పాల్గొన్నారు.

## టిక్కెట్ల కేటాయింపులో లంబాడీలకు అన్యాయం చేస్తే కాంగ్రెస్‌ను ఓడిస్తాం

చుంచుపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు అన్యాయం చేస్తే పార్టీని ఓడిస్తామని న్యాయవాది, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. చుంచుపల్లి తండాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు ఎమ్మెల్యే టిక్కెట్ లంబాడీల కేటాయించాలని, మహబూబాబాద్ టికెట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భారత్ జోడో యాత్ర డాక్టర్ బెల్లయ్య నాయక్‌కు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ 10 ఎమ్మెల్యే సీట్లు లంబాడీలకు కేటాయించాలన్నారు. టిక్కెట్ల కేటాయింపుల్లో లంబాడీ సామాజిక వర్గానికి టిక్కెట్లు ఇవ్వాలని, జనాభా దమాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సింగిల్ లార్జెస్ట్ ఓటు బ్యాంకు ఉన్న లంబాడీలకు కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ పాలన నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక అనుబంధం ఉందని, గతంలో తెలంగాణ ఉమ్మడి ఏపీలో పలు మార్లు లంబాడీల ఓటుతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లంబాడీలకు ఏడు టిక్కెట్లు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు టిక్కెట్లు రినివ్వకుండా పీసీసీ నాయకులు కుట్రలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, రవి, బాలు, బీమా నాయక్, భాస్కర్ నాయక్‌లు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ టీచర్ శైలజ మృతికి ఎల్టా సంతాపం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆదిములవు శైలజ మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. ఆమె పనిచేసిన ప్రతీ పాఠశాలలో వృత్తికి అంకితమై పనిచేసి విద్యార్థులకు ఇంగ్లీష్ భాష ప్రావీణ్యాన్ని పట్టును పెంచి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రీసోర్స్ పర్సన్‌గా జిల్లా అధికారుల, తల్లిదండ్రుల మన్ననలు పొందారు. ఆమె మృతికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ దస్తగిరి, ప్రభాకర్, జహంగీర్ షరీఫ్, వారణాసి వెంకటేశ్వరరావు, జయదాస్, షేక్ మీరా హుస్సేన్, సైదులు, తబిత సంధ్యారాణి, జానకీదేవి, సుధారాణిలు సంతాపం తెలిపారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు: వనమా

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే వనమా సమక్షంలో వివిధ పార్టీల నుంచి 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వర్సా లక్ష్మయ్య, కారం నరసింహారావు, వాసా శంకర్, వజ్జా రాణి, పున్నం రాధా, వజ్జా రాధాకృష్ణ, దాది అశోక్, సాటివారిగూడెంకు చెందిన కుటుంబాల వారు చేరారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కొట్టి వెంకటేశ్వర్లు, భూక్యా రాంబాబు, జకునకల సుందర్, శేషాద్రి వినోద్, కాసుల వెంకట్,బర్ల రత్నాకర్, బత్తుల వీరయ్య, కృష్ణార్జున్‌రావు, తుంపురి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## గడప గడపకు గ్యారెంటీ కార్డు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

చుంచుపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త: గడప గడపకు గ్యారెంటీ కార్డులతో కాంగ్రెస్‌నాయకులు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని బీ బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య అన్నారు. సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీ గార్డులతో రాష్ట్రంలో మార్పు రానుందని పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి మల్లికార్జున్ అన్నారు. నాయకులు కీరినత ఒడయ్య, శంకరయ్యలతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని ధన్బాద్‌లో ఎడవల్లి కృష్ణ నాయకత్వాన్ని బలపరుస్తూ వారు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు వెంకటేశ్వర్లు, ఒడయ్య, శంకర్, సూరి, నారాయణ, శ్యాం, కుమార్, ఇస్మాయిల్, గౌస్, నరేష్, సల్మాన్, డానియేల్, రెహమాన్, డేవిడ్, శ్రీను, ఫైజుద్దీన్, కలిపాక సత్యనారాయణ, లక్ష్మణ, శగన లక్ష్మణ్, గుణ, పవన్, మొద్దు శ్రీను, రాజేష్, కుమారస్వామి, రాజేందర్‌లు పాల్గొన్నారు.






## పీవీకే 5గని కార్మికులను కలుసుకున్న రజాక్

కొత్తగూడెం, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో మంగళవారం కార్మికులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి యాజమాన్యంతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, గడప రాజయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 24 - ప్రభాతవార్త:



చెడుపై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనగర్ పెద్దలు ఘనంగా నిర్వహించారు. కోనేరు పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, వట్టికొండ సాంబశివరావు, సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై సంతోష్, సురేష్, ఐకి సత్యనారాయణ, వల్లాల ప్రసాద్, అన్వర్‌పాషాలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణేష్ టెంపుల్‌నుంచి అమనమవారి విగ్రహాన్ని మేళతాళాలతో శ్రీనగర్ అయ్యప్ప ఆలయం వద్దకు తీసుకొచ్చి షమీ పూజ చేసి అందరికి జమ్మి ఆకులను అందించారు. దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యత నాది

**- ఓటర్లకిచ్చిన హామీలు నెరవేరుస్తా**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 24 - ప్రభాతవార్త: ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలని మనస్ఫూర్తిగా తలంపు ఉంటే అభివృద్ధి దానంతటదే పరుగులు పెడుతుందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్‌అన్నారు. మన కొత్తగూడెం – మన కామేష్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 9, 10, 11 వార్డుల్లో బీఎస్పీ ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేస్తే మూడు ప్రాంతాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సుజాతనగర్ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలని అన్నారు. వ్యవసాయాన్ని, పారిశ్రామిక ప్రగతిని అనుసంధానం చేస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించవచ్చని అన్నారు. సాయి, అల్లకొండ శరత్, కేతిని కుమారి, రాజేందర్, భానుమతి పాల్గొన్నారు.



# తాళ్ళూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ అభ్యర్థి డా.తెల్లం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త**

బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు. రానున్న భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కొరకు తాళ్లూరి పంచాక్షరయ్య పూర్తి మద్దతు కావాలని తెల్లం వెంకట్రావు గెలుపుకు కృషి చేయాలని తాళ్లూరి పంచాక్షరయ్యను కోరారు. ఈ సందర్భంగా తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ..దేశంలోనే ఎక్కడ లేనటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ఉన్నటువంటి రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమని కనుక అభివృద్ధి పథంఒల రాష్ట్రాన్ని నడిపిస్తున్నటువంటి నాయకుడు కెసిఆర్ అని అందుకొరకు డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపునకు నాయొక్క సంపూర్ణ మద్దతు ఉంటుందని అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గంలో గతంలో నాతో కలిసి పని చేసిన ప్రతి ఒక్కరు కూడా డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపుకు కొరకు కృషి చేసే విధంగా సమిష్టిగా పని చేసే విధంగా చేస్తానని తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ నాయకులు కామిరెడ్డి, రామ కొండారెడ్డి, మండల నాయకులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షులు గోనెల నాని, భద్రాచలం కమ్మ సంఘం అధ్యక్షులు అడిసుమల్లి జగదీష్, సెక్రటరీ చావా లక్ష్మీనారాయణ, కమ్మ సంఘం కార్యవర్గ సభ్యులు, పాకాలపాటి శివబాబు, తాళ్లూరి ప్రభాకర్‌రావు, తాళ్లూరి రాధాకృష్ణ, ప్రసాద్, తాళ్లూరి రమేష్, నవీన్ పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**





భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అబి.ేషకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను చిత్రకూట మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## ఎస్సై, కానిస్టేబుల్, ఉద్యోగాలు సాధించిన యువకులు

**-అభినందించిన తెలంగాణ ర్త్రాష ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అదే గ్రామానికి చెందిన ఎస్సై మేడం తేజేశ్వర్ రెడ్డి, ఫైర్ కానిస్టేబుల్ పేరం వెంకట్రామిరెడ్డి, బెటాలియన్ కానిస్టేబుల్ మారుడి వెంకటేశ్వర రెడ్డి ఉద్యోగాలు ఎంపిక కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి కృషి పట్టుదలతో ఒక గోల్ ఏర్పరుచుకొని ఉన్నతమైన లక్ష్యాలతో ఉద్యోగాలు సాధించినందుకు ప్రత్యేకంగా ఆ యువకులను అభింనందిచారు.

## దేవాలయ అధికారులపై జరిగిన దాడికి ఖండన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన సిబ్బందిపై పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కొందరు దాడి చేయడంపై టీటీడీహెచ్‌డీపీపీ దుమ్ము గూడెం మండల ధర్మాచార్య పిలకా నాగేం దర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. స్వామి వారికి చెందిన దేవాలయ భూముల్లో కొందరు ఆక్రమించుకోవడాన్ని ఆయన ఖండించారు. దేవుని భూములు దేవాలయానికి చెందాలని, దేవస్థాన భూములపై సర్వ హక్కులు దేవాలయానికి కల్పించి భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మారాయిగూడెంలో సమ్మక్క, సారలమ్మను దర్శించుకుని డా.తెల్లం వెంకట్రావు



**-బీఆర్ఎస్‌లో చేరిన పలు కుటుంబాలు, ఆటో యూనియన్ నాయకులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి, మారాయిగూడెం, బొచ్చుగుప్ప, నారాయణరావుపేట, లచ్చిగూడెం తదితర గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బొచ్చుగుప్ప గ్రామం వద్ద డా.తెల్లం వెంకట్రావుకు గ్రామస్తులు ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం మారాయిగూడెం గ్రామంలోని సమ్మక్క, సారలమ్మ, దేవతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలుపొందితే మారాయిగూడెం, కొత్తపల్లి, ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు త్రాగు, సాగు నీరు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలను ఆయన హామీ ఇచ్చారు. డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో మారాయిగూడెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల సభ్యులు, పలువురు ఆటోయూనియన్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు సోడి తిరుపతిరావు, మడకం రామారావు, కూసం ధర్మారాజు, సర్పంచ్‌లు ఇర్ప చంటి, కల్లూరి రజిని, గుండి వెంకటేష్, తెల్లం రామకృష్ణ, సరియం సీతారామారావు, అపకా వీర్రాజు, దామెర్ల శ్రీనివాస్, జిలకర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యుడు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు రేగా చేతులమీదుగా మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేల నగదుతో పాటు మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున విన్నర్, రన్నర్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ మ్యాన్ ఆఫ్ ద సీరిస్ ట్రోఫీల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, ట్రస్ట్ సభ్యుడు పెరం రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు కామిరెడ్డి రామకొండారెడ్డి, టోర్నీ నిర్వహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచుల్ని బెదిరిస్తే మీవెంట ఉంటారనుకుంటున్నారా

### నిన్న హస్తం గూటికి - నేడు గులాబీ గూటికి

### మంత్రి పువ్వాడ సమక్షంలో చేరిక



**రఘునాథపాలెం అక్టోబర్ 24, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధికార పార్టీ సర్పంచ్‌లకు ప్రలోభాలు పెట్టి బెదిరించినంత మాత్రనా మీ వెంట ఉంటారనుకుంటున్నారా ఇది కేవలం భ్రమ మాత్రమే నని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హితవు పలికారు. రఘునాథపాలెం మండలంలోని సర్పంచులను కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీనుండి చేర్చుకోవడం అవివేకమని సేచ్ఛగా ఉంటున్న వారికి మాయమాటలతో లొంగదీసుకొని చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్న తీరును గర్హించారు. నాడు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎన్‌వి బంజర సర్పంచ్ సక్రాంనాయక్, రజబ్‌అలీనగర్ సర్పంచ్ బోడ శరత్, ఉపసర్పంచ్ దంగుల నరసింహారావు, మంగ్యాతండ సర్పంచ్ జీజామత్రు లను మంత్రి సాదరంగా ఆహ్వానించి వారి మెడలో గులాబి కండువాలు వేశారు. నిన్న హస్తం గూటికి చేరిన వారందరూ గులాబి గూటికి చేరడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పువ్వాడ విజయం కోసం వారి నాయకత్వంలోనే పనిచేస్తామని తద్వారా కృషి చేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చినట్లు మండల



పార్టీ అధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్ తెలిపారు.

# మాటలు హద్దు దాటితే చర్యలు తప్పవు

**-తుమ్మల నాగేశ్వరరావు ఆలోచించుకుని మాట్లాడాలి**

**-మళ్ళీ పువ్వాడ అజయ్ గెలవడం ఖాయం**

**-తుమ్మలను చూసి కార్పొరేటర్‌లు బయటకు వెళ్ళాలంటే భయపడుతున్నారు**

**-ఎక్కడ కండువా కప్పి ఫోటో దిగుతాడేమోనని**

**-మంత్రి పువ్వాడను విమర్శించే స్థాయి మిక్కిలి మంజులకు లేదు**

**-మాజీ మంత్రి తుమ్మల, కాంగ్రెస్ శ్రేణులపై ధ్వజమెత్తిన బీఆర్ఎస్ శ్రేణులు**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ జిల్లా నగర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తాళ్ళూరి జీవన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్‌ఉద్దీన్ ,బీఆర్ఎస్ కేవీ రాష్ట్ర నాయకులు పాల్వంచ కృష్ణ, షకీన, జక్కుల లక్ష్మయ్య, గొల్లపూడి హరికృష్ణ, మహేష్, నరేష్, శంకర్‌రావు, గంటా భిమయ్యలు పాల్గొని మాట్లాడారు. ముందుగా పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ .. ఖమ్మం నియోజకవర్గంలో తుమ్మల నాగేశ్వరరావు ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో ఉండే నాయకులపై చెడు వ్యాఖ్యలు చేస్తారని, తుమ్మల నాగేశ్వరరావు ఆలోచించుకోవాలని, 6 నెలల క్రితం మీ ఆలోచనకు ఇప్పుడు ఏదో పెను మార్పులు జరుగుతాయని అనుకోవడం తప్పు అని, చాలా మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మీ పార్టీలోకి వస్తారని, పొంగులేటి అనుచరవర్గం ఆరోపణలు చేసి మిమ్మల్ని బలి పశువులు చేస్తున్నారని అన్నారు. అసలైన కాంగ్రెస్ నాయకులు తుమ్మల వంచన చేరడం లేదా మీరు ఏ పార్టీకి వెళ్తే ఆ పార్టీకి వచ్చే నాయకులే ఉన్నారా, మీ పార్టీకి ఖమ్మంలో అసలైన అభ్యర్థి ఎవరో ఇప్పటి వరకు కూడా తెలియకపోవడం హాస్యాస్పదం అని అన్నారు. ఖమ్మం జిల్లాలో కీలకమైన పాత్ర వహించిన టీడీపీ రాష్ట్ర నాయకుడు జీవన్‌కుమార్‌పై ఎన్ని కేసులు బనాయించారో మీకు గుర్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర స్థాయి మంత్రిని పట్టుకుని మతి తప్పి మాట్లాడుతున్నారని, అంటే మీ సభ్యత సంస్కారం ఏంటో స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు. తుమ్మల ఏ విధంగా మాట్లాడితే మీ రాజకీయ అనుభవం, చరిత్ర భూస్థాపితం అవుతుందని అన్నారు. సోనియా గాంధీ ఫ్లెక్సీలు చింపింది మేమా ...? మీతో పాటు కూర్చున్న వ్యక్తులు కాదా .. అది మీరు గమనించాలని అన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా అధికారంలోకి వచ్చేది మాత్రం పువ్వాడ అజయ్‌ననే, అతి త్వరలో మీకు స్పష్టత వస్తుందని అన్నారు. తాళ్ళూరి జీవన్‌కుమార్ మాట్లాడుతూ .. తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పువ్వాడ అజయ్‌కుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారని, చరిత్రపై అవగాహన ఉన్న వ్యక్తి అటువంటి వ్యాఖ్యలు చేయకూడదని, దసరా పండుగ రోజు మహిళలు, పిల్లలు రోడ్లపైకి వచ్చి బతుకమ్మ ఆడుతున్నారని అన్నారు. నిజాం రాజు ఖాసీ రజ్వీతో పువ్వాడ అజయ్‌కుమార్‌ను పోల్చడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పొంగులేటి రెండు నెలల క్రితం ఖమ్మం నియోజకవర్గంలో పువ్వాడ మీద బచ్చా నాయకుడిని పెట్టి ఓడిస్తానని శపథం చేశారని, అంటే 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి ముందు బచ్చా నాయకుడా ...? ఆ భచ్చా ఎవరో ప్రజలకు తెలియజెప్పాలని అన్నారు. పొంగులేటి నీడన తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కేసిఆర్ 113 మందికి సీట్లు విడుదల చేసిన తరువాత తుమ్మల నాగేశ్వరరావు పార్టీని వీడారని, నాటి నుండి బీఆర్ఎస్ పార్టీని అవినీతి పార్టీగా చిత్రీకరిస్తున్నారని, మరీ అవినీతి పార్టీలో మీరు మంత్రి పదవి ఎందుకు అనుభవించారని, ఇంత కాలం ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మా కార్పొరేటర్‌లు, నాయకులు మీ చర్యల వల్ల ఫంక్షన్‌లను వెళ్ళేందుకు జంకుతున్నారని, అక్కడకు తుమ్మల నాగేశ్వరరావు వచ్చి ప్రమేయం లేకుండా కండువా కప్పి ఫోటో దిగి సోషల్ మీడియాలో పెట్టి చిల్లర రాజకీయం చేస్తారేమో అని భయభ్రాంతులకు లోనవుతున్నారని అన్నారు. మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ మాట్లాడుతూ .. మిక్కిలినేని మంజుల మాటలు హాస్యాస్పదంగా ఉన్నారని, నిత్యం మంత్రి నామస్మరణం చేసే బదులు రామ నామస్మరణ చేస్తే పుణ్యం అన్నా వస్తుందని అన్నారు. ఒక అధికారి చెయ్యి పట్టుకుని కొరికితే ఆయనకు గాయమైందని, అప్పుడు కూడా కేసు పెట్టుకుంటే న్యాయ వ్యవస్థ చులకన అవుతుందని, మీకో న్యాయం వాళ్ళకో న్యాయమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఒక్కరి మీద కూడా అక్రమ కేసు బనాయించలేదని అంటున్నారని, మీ భర్త మిక్కిలినేని నరేందర్ మీద నాడు తుమ్మల నాగేశ్వరరావు కేసు బనాయిస్తే మేమంతా ధర్నాలు చేశామని, అది గుర్తుంచుకోవాలని, ఇల్లందరు సర్కిల్‌లో పెద్ద ఎత్తున రాత్రి అని కూడా చూడకుండా ధర్నా చేసింది మర్చిపోయారా అని ప్రశ్నించారు. మిక్కలినేని మంజుల మంత్రి పువ్వాడను విమర్శించే స్థాయి నీది కాదని, కొంచెం చూస్కొని మాట్లాడాలని, మేం కూడా మాట్లాడగలం అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు కారణంగా మైనార్టీ నాయకులు బుడాన్ బేగ్ పార్టీ మారారని, మీ స్వార్థం కోసం మంచిగా ఉన్న వ్యక్తికి కండువా కప్పి వదిలేశారని, వారిని తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారని అని అన్నారు. మాటలు హద్దు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు.






## మందాకు బిఫాం అందజేత

**తొలిసారి ఎన్నికల బరిలో..**

**రఘునాథపాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఇండియన్ క్రిస్టియన్ బోర్డు రాష్ట్ర అధ్యక్షులు జాన్ మాస్కె చేతుల మీదుగా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన ఎస్‌సి, యస్‌టి, బిసి, మైనార్టి మహాసేన పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షుడు మంద సంజీవరావు బి పారమ్‌ను అందుకున్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపిక చేసిన తరుణంలో సంజీవరావు తొలిసారి ఎన్నికల్లో పోటీచేయడానికి అరుదైన అవకాశం దక్కింది. అత్యధిక ఓటు బ్యా ంక్ కలిగిన నియోజకవర్గంలో పాలేరు బరిలోకి దిగిన తరుణంలో సంజీ వరావుని ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బి పారమ్ కేటాయించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాస్టర్ వినోద్‌కుమార్, రాష్ట్ర, జిల్లాకమిటీసభ్యులు జీవరత్నం, నరేష్, ఇమాన్యుయేల్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతాపనేని ఆశయ సాధనకు కృషి

**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**



ప్రజాసమస్యల పరిష్కారానికి కమ్యునిజం సిద్దాంతం సోషలిష్టు వ్యవస్థ మాత్రమే పరిష్కరిస్తుదని నమ్మిన జీవితాంతం, గ్రామాభివృద్ధికి సర్పంచ్‌గా 30 ఏళ్లు ఏకగ్రావంగా ఎన్నికై పోరాటాల్లో ముందున్న దివంగత ప్రతాపనేని సత్యనారాయణ ఆశయసాధనకు కృషి చేద్దామని జిల్లా సిపియం కార్యదర్శి నున్న నాగేశ్వ్రరావు అన్నారు. మండల పరిధిలోని కామంచికల్ గ్రామంలో 7వ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ , కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థి దశనుండి గ్రామ అభివృద్ధి ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు గ్రంథాలయాన్ని స్థాపించి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, బండి రమేష్, పొన్నం వెంకటేశ్వ్రరావు, మాదినేని రమేష్, మేరుగు సత్యనారాయణ, ఎర్రా శ్రీనివాస్, నంద్రా ప్రసాద్, పొన్నగంటి సంగయ్య, నాగేశ్వ్రరావు, వీరయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వాస్త వ్యురాలు యశోదమ్మ రూ. 2లక్షల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అంద జేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలు వాతో సత్కరించి శ్రీస్వామి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.




## శ్రీకనకదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24 :



మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామంలో శ్రీకనకదుర్గ దేవి పంచమ నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దసరా పండుగ సందర్భంగా పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, కనకయ్య, వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, వెంకన్న, మధుకుమార్, లబ్ధుల్లా, మైబూబ్‌పాషా, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయ దశమి వేడుకలు

అశ్వాపురం,అక్టోబర్24,ప్రభాతవార్త.



మండలంలోని 24గ్రామ పంచాయతీలలో సోమవారం విజయదశమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామదేవతలకు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పురోహితుడిచే ఆయుధ పూజ నిర్వహించారు. దసరా సందర్భంగా నిర్వహించిన శమీపూజలో జమ్మిచెట్టు ప్రాముఖ్యతను పాండవులు అరణ్యవాస సమయంలో జమ్మిచెట్టుపైనే వారి ఆయుధాలను ఎందుకు దాచారో పురోహితులు వివరించారు. మండల ప్రజాప్రతినిధులు ప్రజలు దసరా వేడుకలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో ఎస్సైలు తిరుపతిరావు,సురేష్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారులు వాహనాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు

దేవరుప్పుల, అక్టోబరు 24 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దసరా సందర్భం గా భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది వాహనాలకు, ఆయుధాలకు, రికార్డు పుస్తలకాకుస్థానిక అర్చకులు ఉప్పల రమేష్ శర్మ ఆయుధ, శాంతిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెడుపై విజయానికి ప్రతీక విజయదశమి అని, దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతీ ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు యాకేష్, అశోక్, రామకృష్ణ, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరేలా మ్యానిఫెస్టో

**-ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన**

**-మణుగూరులో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోవిడుదల చేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24 :

అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో తయారు చేసి ప్రకటించారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. దసరా పండుగ సందర్భంగా మణుగూరు పట్టణంలో ఆయన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వల పాలన ఉందన్నారు. అన్నిరంగాలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉందని అన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. అద్భుతంగా సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టో ఉందని, అన్ని వర్గాలు ఆర్థిక అభివృద్ధి సాధించేలా తయారు చేసినట్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థం అయ్యేలా మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రచారం చేయాలన్నారు. మూడవ సారి సీఎంగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేయనున్నారని, పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధి మోజార్టీ సాధిస్తుందని ఆయన అన్నారు.మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు.తొలుత ఆయన నియోజకవర్గం ప్రజలకు భద్రాద్రి శ్రీరాముని, శ్రీ మేడారం సమ్మక్క, సారలమ్మల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి. ప్రభాకర్‌రావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కీసర శ్రీనివాసరెడ్డి, యూసఫ్ రీఫ్, నూకారపు రమేష్, కృష్ణ, వెంకటరెడ్డి, అబ్దుల్‌రవూఫ్, కాపా శివాజి, వీరభద్రయ్య, కలగూర శంకర్, మేకల రవి, ప్రభుదాసు, రమణయ్య, రమాదేవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

**విప్ రేగా కాంతారావు**

పినపాక, అక్టోబర్ 24, ప్రభాతవార్త



కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని విప్ రేగా కాంతారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలో పర్యటించిన ప్రభుత్వ స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మండల కేంద్రం గ్రామానికి చెందిన కొమరం రామచంద్రమూర్తి గతంలో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండగా ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రామచంద్రమూర్తి మరణించారు. స్పందించిన ప్రభుత్వ విప్ రేగా కాంతరావు ఇన్సురెన్సుకు సంబంధించిన పత్రాలను స్వయంగా చొరవ తీసుకుని పంపించారు. అనంతరం ఇన్సురెన్సు నుంచి మంజూరైన రెంటు లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు పార్టీ ఇన్సురెన్సు సదుపాయం కల్పించిందని, పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ బీమా సదుపాయం కల్పించినట్టు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుటుందని అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తమ పాలన సాగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, స్థానిక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, అధ్యక్షులు చింతపంటి సత్యం, గ్రామ అధ్యక్షులు సత్తిరెడ్డి, కటకం గణేష్, మన్యం మనుగడ పత్రిక రీజినల్ మేనేజర్ కొత్త దామోదర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ దసరా

**-అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**-తరలివచ్చిన భక్తులు, ఆయుధ పూజలు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:



మణుగూరు మండలంలోని ప్రజలు దసరా పండుగను అత్యంత ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు.దీంతో అమ్మవార్ల ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యంలో తరలివచ్చి దర్శించుకున్నారు. అన్ని అమ్మవార్ల ఆలయాల వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, సీఐ ఏ.రమాకాంత్‌లు పోలీస్ తమ సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ నిర్వహించారు. మండలంలోని మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీ, ఏరియా ఆస్పత్రి, సమితిసింగారం, అశోక్‌నగర్, ముత్యాలమ్మ నగర్, మణుగూరు పట్టణంలో శ్రీకాళీమాత, కనకదుర్గ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని భక్తులు శమీ, ఆయుధ పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, సీఐ ఏ. రమాకాంత్, ఎస్సైలు శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా దసరోత్సాహం...తరలివచ్చిన భక్త జనం

## -భక్తులతో కిక్కిరిసిన సింగరేణి పాఠశాల మైదానం-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు









ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

దసరా ఉత్సవాలు రెండో మైసూరుగా ప్రసిద్ధిగాంచిన ఇల్లెందులో దసరా ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలకు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా హాజరయ్యారు. దసర పండుగను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఇల్లెందు పట్టణ మంతా ఇసుకేస్తే రాలనంతా జనంతో కిక్కిరిసిపోయిందనే చెప్పొచ్చు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పురపాలక పాలకవర్గం వేడుకలను దూరంగా ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిరమిట్లు గొలిపే విద్యుత్తు కాంతులతో సింగరేణి క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదిక చిన్నపాటి సినీ వేడుకగా కొనసాగిందనే చెప్పొచ్చు. వేడుకల్లో అలరించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో వచ్చిన భక్త జనంలో జోష్ నింపిందనే చెప్పొచ్చు. ఈ వేడుకలకు సంబందించి పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఎన్నికల కోడ్ నేపథ్యంలో వచ్చిన భక్తులకు శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా వేడుకలకు వచ్చిన ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ దసరా ఉత్సవాలంటేనే రాష్ట్రంలోనే ఇల్లెందుకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు దసరా వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణతో జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జమ్మిపూజలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా నిర్వహణ లోపంతో మైదానంలోకి వచ్చే భక్తులకు సంబందించి ఒకే గుటు ఉండటంతో వచ్చే పోయే భక్తులతో తోపులాట జరిగింది. సుమారు 20 నిమిషాల పాటు భక్తుల రాకపోకలతకు తీవ్ర ఆటంకం ఏర్పడటంతో పోలీసుల చోరవతో పాఠశాల మరో ద్వారంను తెరిపించడంతో సమస్య పరిష్కారమైందనే చెప్పొచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, పురపాలక కౌన్సిలర్లు, రంగనాథ్, సుధీర్ తోత్లా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను అబాసుపాలు చేసేందుకు కుట్ర: దిండిగాల



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

దసరా ఉత్సవాలను, నిర్వహిస్తున్న కమిటీని అబాసుపాలు చేసేందుకు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కుట్రపూరితంగా వ్యవహరించాడని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, దసర ఉత్సవకమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పురపాలక పాలకవర్గం వేడుకల్లో పాల్గొనకూడదనే ఉద్దేశ్యంతోనే కమిటీని ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో ఛైర్మన్‌కావాలనే మధ్య మధ్యలో మైక్‌ను తీసుకుని కమిటీ సభ్యులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వేడుకలను ఉత్సవకమిటీ నిర్వహిస్తుందని మున్సి పాలిటీకి సంబంధం లేదని లోటుపాట్లు ఉంటే క్షమించాలంటూ పదే పదే అనడం ఎంత వరకు సమంజసమని అన్నా రు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కేవలం శుభా కాంక్షలు మాత్రమే చెప్పి వేడుకలను తిలకించా ల్సింది పోయి కమిటీ సభ్యుల పేర్తు చదువు తున్న క్రమంలోనే వారి పేర్లు బయటకు రాకుండా అడ్డుకున్నారన్నారు. ఇదే విషయమై తాను ప్రశ్నించే క్రమంలో తనపై దాడికిసైతం యత్నించారని ఇన్ని సంవత్సరాల రాజకీయ జీవితంలో తానేప్పుడు కాంట్రవర్సీకి వెళ్లలేదని ప్రజలందరికీ తెలుసునన్నారు. కేవలం వేడుకలను నీరుగార్చే విధంగా కక్షపూరితంగా తన బందువులతో స్టేజీవద్దకు చేరుకుని ఇష్టాను సారంగా మాట్లాడుతూ వ్యవహరించిన తీరు ఛైర్మన్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన పార్టీని భ్రష్టుపట్టించే విధంగా ఛైర్మన్ వ్యవహరిస్తున్నా డని ఛైర్మన్ చేసిన దుర్మార్గాలన్ని తమ వద్ద ఆదారాలతో ఉన్నాయని సమయం వచ్చినప్పుడు ప్రజల ముందుపెడుతామన్నారు. కేవలం పార్టీ ప్రతిష్టను భంగం కలిగించవద్దనే ఉద్దేశ్యంతోనే నాయకులు ఆగుతున్నారని గుర్తు చేశారు. దిండిగాలపై దాడికి పాల్పడి అవమాన పరిచేవిధంగా వ్యవహరించిన ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు వెంటనే భేషరతుగా క్షమామణ చెప్పాలని లేని పక్షంలో ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ సమావేశంలో రంగనాథ్, మేకల శ్యాం పాల్గొన్నారు.

# పార్టీకి నిజమైన వెన్నుపోటుదారుడు దిండిగాల: ఛైర్మన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో భారస పార్టీకి ఎమ్మెల్యేకు నిజమైన వెన్నుపోటుదారుడు దిండిగాల రాజేంద ర్ అన్ని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ దసరా వేడుకల నేపథ్యంలో స్టేజీపైకి మొదటి వరుసలతో దిండిగాలను పిలవనందుకు కక్షపూరితంగా ఎమ్మెల్యే సాక్షిగా తనపై దాడికిపాల్పడ్డాడని ఎమ్మెల్యే ఎంతచెప్పినా వినకుండా ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నా రు. తాను ఎవరిని అబాసుపాలు చేసే విధంగా వ్యవహరించలేదని వేడుకలు సజావుగా సాగేం దుకుతాను తనపాలకవర్గంతో కలసి కృషి చేశామ న్నారు. సేజీ పైకి నాయకులందరూ వచ్చిన నేపథ్యంలో పురపాలక కౌన్సిలర్లు స్టేజికిందనే కూర్చోవడంతో వారందని స్టేజిపైకి రావాలని పిలవడం తప్పా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో యూనియన్ నాయకుడు ఉద్యోగి రంగనాథ్‌కు కమిటీ సభ్యునిగా కార్యక్రమ నిర్వాహకుడిగా ఎలా బాధ్యతలు అప్పగిస్తారని ప్రశ్నించారు. రాజేందర్ కేవలం బయటకు కనబడేంత మంచి వ్యక్తి కాదని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్నంత సేపు పార్టీ, ఎమ్మెల్యే భజన చేస్తాడని బయటకు వచ్చాక వెన్నపోటుకు ప్రణాళికలను రూపొందిస్తాడన్నారు. ఉద్యమ నాయకుడిగా చెప్పుకుంటూ కూడబెట్టిన ఆస్తులు, కట్టిన ఇళ్లు, సంక్షేమ పథకాల ఇప్పిస్తామంటూ చేసినదందాలవివరాలన్నీ ఉన్నాయన్నారు. రౌడీషీ టర్ మేకల శ్యాం పార్టీకి పట్టుమని పదిఓట్లు కూడా వేయించని వ్యక్తి పట్టుకుని ఛైర్మన్‌గా నన్ను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నప్పటికీ పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. దిండిగాల రాజేందర్ పార్టీలో ఉంటూనే కట్టప్ప, శకుని పాత్రను పోషిస్తున్నారని ఈ విషయం ఎమ్మెల్యే, అధిష్టానం గమనిం చాల్సిన అవసరం ఉందని లేని పక్షంలో ఇల్లెందు లో పార్టీ ఓటమి ఖాయమన్నారు. తాము ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వద్దన్న విషయం వాస్తవమే నని కానీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మాట మేరకు ఎమ్మెల్యే హరిప్రియ గెలుపు శక్తివంచన లేకుండా కృషిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రవి, కటకం పద్మావతి, వీణ, రవిందర్, నవీన్, ఆజామ్ పాల్గొన్నారు.




# భాజపా అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు నియోజకవర్గ భాజపా ఎమ్యేల్యే అభ్యర్థిగా తనను గెలిపించి ఆశీర్వదిండాలని భాజపా అభ్యర్థి రవిందర్ నాయక్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు తనకు ఇల్లెందు భాజపా అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. రైతు బిడ్డగా గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవ చేసిన అనుభవం ఉందన్నారు. ఖమ్మం ఎంపీగా సైతం పోటీ చేశారని ఆ సమయంలో ఇల్లెందు నుంచి తనకు 23వేల ఓట్లు వచ్చాయని ప్రజల ఆశీస్సు తప్పకుండా ఉంటుందన్నారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్రానికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే ఇల్లెందు ప్రాంత సింగరేణి, గిరిజన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమసుందర్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బాలగాని గోపి, కృష్ణ, రవిందర్, శ్రీను, రాంచందర్, నాగరాజు, వెంకటేశ్వర్‌రావు, రుద్రయ్య పాల్గొన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలి



కొణిజర్ల,అక్టోబర్24,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోతు మదన్‌లాల్‌ను, బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పోట్ల శ్రీనివాసరావు మంగళవారం పెద్దగోపతి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామపంచాయతీలో పార్టీ వైరా అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు కోసం గ్రామంలోని బాలవీరుడు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పోట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు ఆదరిస్తున్నారని, మరోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ చరిత్ర తిరగరాస్తారని, ఖమ్మం జిల్లాలో ఉ న్న పది ఎమ్మెల్యే స్థానాల్లో ఖచ్చితంగా విజయం సాధిసానతరని, వైరాలో మదన్‌లాల్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కారు గుర్తుపై ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన తడికమళ్ళ జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు తాల్లూరి పుల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొచ్చర్ల బిక్షం, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, ఉసికల చిరంజీవి, సంపేట కన్నయ్య, ఉప్పెర్ల వెంకటేశ్వర్లు, చింతనిప్పు బాబు, వడ్డానపు బాబు, శ్రీను, పెంటె రామారావు, దామెర్ల రాజు, దుంపల కపిల్, బుద్దా మణికుమార్, చిన్నప్ప, గుడివాడ వెంకటి, గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



*నేలకొండపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సమక్షంలో మంగళవారం ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దేవరశెట్టి రాము, పగిడిమర్రి అజయ్‌కుమార్, దేవరశెట్టి మురళీ, సిలివేరు భద్రయ్య, కాసాని వెంకటేష్ , శ్రతి రఘుసింగ్, ప్రవీణ్, నాగరాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గులాబి కండువాలను కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నేలకొండ పల్లి పిఏసి ఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మం డల బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కే.హుస్సేన్, రామారావు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో



## అమృత్ కలశ యాత్ర

*కొణిజర్ల,అక్టోబర్24,ప్రభాతవార్త:*
నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం వారి ఆధ్వర్యంలో మేరి మాటి మేరా



దేశ్ కార్యక్రమంలో భాగంగా వైరా రఘునాధపాలెం మండలాల సహకారంతో బ్లాక్ లెవెల్ అమృత కలశ యాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువ అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు అకౌంట్స్, ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ సహకారంతో పల్లిపాడు వైరాలో మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వైరా రఘునాధపాలెం మండలాలు కలిపి బ్లాక్ లెవెల్ అమృత కలశ యాత్ర మేళతాళాలతో, బతుకమ్మలతో, కోలాటాలతో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని ప్రతి గ్రామంలో సేకరించిన మట్టి లేదా బియ్యపు నమూనాలను మండలస్థాయికి తీసుకొచ్చి అమృత కలశంలో నింపి ఆ అమృత కలశాన్ని మన దేశ రాజధాని అయిన ఢిల్లీకి పంపించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరితో మేరి మట్టి మేరా దేశ్ ప్రతిజ్ఞ చేయించి మన దేశానికి ఆర్మీలో ఉండి సేవలు అందింఇన రిటైర్డ్ ఎన్జీవో మురళిని సన్మానించి అనంతరం వైరా రఘునాధపాలెం మండలంలోని మట్టి నమూనాలు కలిగిన కలశాలతో అమృత కలశ యాత్ర మేళతాళాలతో, బతుకమ్మలతో జాతీయ పతాకాలతో, కోలాటాలతో ర్యాలీగా వచ్చి ఫ్రెండ్స్ యూత్ మందిరం పల్లిపాడు దగ్గర ఏర్పాటు చేసిన అమృత్ కలశంలో నింపి ఆ మట్టిని నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ అశోక్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి వైరా హెడ్ ప్రసన్నకుమార్, సురేష్, ఉదయ్, కోటేశ్వరరావు, వైరఆ బ్లాక్ లెవెల్ పంచాయతీ కార్యద ర్శులు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్, మేడా మోహన రావు, మేడా నర్సింహారావు, ఎనగంటి కృష్ణ, కావూరి కోటేశ్వర రావు, గుత్తా కృష్ణయ్య, మేడా సైదులు, కీసర సీతారామరెడ్డి, వైరా రఘునా ధపాలెం బ్లాక్ లెవల్ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకా

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన పలువురు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని పేరాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 10 కుటుంబాలకు చెందిన వారు వైస్ ఎంపిపి చిట్లూర ఫణీంద్ర, చిప్పనపల్లి బజరాయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. కాగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి గతంలో పోల్చుకుంటే ఇప్పుడు చాలా బాగుందని అభివృద్ధి కార్యక్రమాలు చూసి తాము పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్పనపల్లి శ్రీను, తగరం హరికృష్ణ, గంధం ఆనంద్, వెంకన్నబాబు, కిషోర్, నాగరాజు, వెంకటేశ్వరావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో విజయదశమి వేడుకలు

### జమ్మిచెట్టుకు విశేష పూజలు

*దమ్మపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
దమ్మపేటలో విజయదశమి పర్వదినాన్ని భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన మండపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దమ్మపేటలో గల అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో సాయంత్రం శమీపూజ కార్యక్రమం నిర్వహించారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న తాటి



*దమ్మపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రాచూరుపల్లి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్‌కు హాజరైన ఆయన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. యువతకు క్రీడలు ఎంతో అవసరమని ప్రతీ ఒక్కరూ కొంత సమయాన్ని క్రీడలపై పెట్టాలని అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకొని ప్రతీ అంశంలో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు.

## ముగిసిన బతుకమ్మ సంబరాలు



*దమ్మపేట ఏజెన్సీ అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
దసరా మహోత్సవం సందర్భంగా గత తొమ్మిది రోజులుగా అర్బన్ కాలనీలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. గత తొమ్మిది రోజులుగా బతుకమ్మలను తయారు చేసి సాంప్రదాయ వస్త్రధారణలో యువతులు, మహిళలు ఉత్సాహబరిత వాతావరణంలో ఆడి పాడి ఉత్సాహంగా నిర్వహించు కున్నారు. తొమ్మిది రోజులు బతుకమ్మలను తయారు చేసి సంబరాలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ దేవీ శరన్నవరాత్రులలో అర్బన్ కాలనీకి చెందిన మహిలలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




## అమ్మవారి మండపాల వద్ద అన్నదానాలు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం, మంగళవారాలలో పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రామాలయంతో పాటు జంగారెడ్డిగూడెం రోడ్‌లో గల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా భక్తులు పలువురు అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## వర్గీకరణతోనే మాదిగల బిడ్డల భవిష్యత్తు



*దమ్మపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ద్వారానే మాదిగల బిడ్డల భవిష్యత్ ఉంటుందని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన రథయాత్ర ఈనెల 26న అనగా గురువారం జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని పేర్కొన్నారు. కావున దమ్మపేట మండలం నుండి అన్ని గ్రామాల మాదిగలు, ప్రజా సంఘాల నాయకులు, యువత అధిక సంఖ్యలో హాజరై జాతి ఉద్యమానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు కాంతారావు మాదిగ, రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు భక్తులకు మంగళవారం మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు. 10వ రోజు ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అదే విధంగా అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు భక్తిప్రపక్తులతో జరిపారు. భక్తులు అనేక మంది అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

**జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు:**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుదవారం సాయత్రం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వఇర దేవస్తానంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితుల ఆధ్వర్యంలో శమీపూజ నిర్వహించగా పలువురు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# ప్రజా ఆమోదం పొందిన ఎన్నికల మెనిఫెస్టో

## - తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీదే అధికారం- 3వ సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్



కారేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :
రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో ప్రజా ఆమోదం పొందిందని వైరా నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మంగళవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబంలో అర్హులైన వారికి అందుతున్నాయని అన్నారు రైతుబంధు పథకం నేడు లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా లక్ష రూపాయలు రుణమాఫీ చేశారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన 9న్నర ఏళ్ళలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రాజ సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్‌ని 3వసారి ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాంగా ప్రభుత్వ పథకాలు అందని కుటుంబం అంటూ లేదని, వాళ్ళ ఆశీర్వాదాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి ప్రజల్లోకి తీసుకెళ్ళి కారు గుర్తుకు ఓటు వేసి టీఆర్ఎస్ పార్టీని గెలిపించి వైరా ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్దదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రచారానికి సంబంధించిన దిశా నిర్దేశాన్ని మండల నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఏజన్సీలో జాతర్లపై చిన్న చూపుతగదు



కారేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :
కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరను మంగళవారం సీపీఐ (ఎం) బృందం సదర్శించింది. జాతరలో వ్యాపారులు, భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు ఏర్పాటు చేసిన వసతుల, బసలను పరిశీలించారు. సీపీఐం (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఏజన్సీలో జరుగుతున్న జాతర పట్ల ప్రభుత్వం వివక్షత కనిపిస్తుందన్నారు. మైదాన ప్రాంతాలలో జరిగే ఉత్సవాలక ప్రత్యేక అధికారులను నియమించి వచ్చే భక్తులకు సౌకర్యాలు లోటు లేకుండా చేస్తుండగా ఏజన్సీలో జరిగే ఉత్సవాలను అదేవిధంగా ఏర్పాట్లు చేయటంలో అలసత్వం చూపుతుందని విమర్శించారు. దూరపు ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతులు లేవని అరకొర మరుగుదొడ్లతో ఇబ్బందులు తప్పటం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఏజన్సీ జరుగుతు జాతరలు, ఉత్సవాల పట్ల వివక్షతన విడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, గిరిజన సగం జిల్లా సహాయ కార్యదరటశ తేజావత్ కృష్ణ పాల్గొన్నారు.

# కోట మైసమ్మ ఆలయంలో మదన్‌లాల్ ప్రత్యేక పూజలు





కారేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ జాతరకు మంగళవారం విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు కైలాసశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ తల్లి దేవాలయాన్న సందర్శించిన మదన్‌లాల్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ పరస పట్టాబి రామారావు శాలువా కప్పి మదన్‌లాల్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఆ చల్లని తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి, ఆయుదారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే... మళ్ళీ బీఆర్ఎస్‌కు పట్టం కడతాయన్నారు. తనపై నమ్మకం ఉంచి వైరా నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని అన్నారు. పీఎం నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రజా ప్రతినిరధులు, నాయకులు బానోత్ కుమార్, హన్మకోండ, రమేష్, ఉన్నం వీరేందర్, అడప పుల్లారావు, జడల వెంకటేకశ్వర్లు, మూడు జ్యోతి, జడల వసంత, జవ్వాజి శ్రీను, షెక్ గౌస్, తాత వెంకన్న, గడ్డం వెంకటేశ్వర్లు, పిర్నీ వెంకటేశ్వర్లు, షేక్ పాషా

## అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ

వైరారూరల్, అక్టోబర్24,ప్రభాతవార్త:



ప్రపంచంలోనే అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా కులమత లేకుండా బతుకమ్మ పండుగను మనందరం సంతోషంగా ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందంతో చిన్నారులు, మహిళలతో ఆడిపాడి కోలాటంతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం చాలా ఆనందదాయకమని లయన్స్‌క్లబ్ వైస్ జిల్లా గవర్నర్ చైర్మన్2 నంబూరి మధుసూదన్‌రావు, రీజియన్ మహిళా కోఆర్డినేటర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత అన్నారు. సాయినగర్ షిరిడి సాయి మందిరం నందు 500 మంది మహిళలు బతుకమ్మలతో ఆడి కోలాటం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు నిర్వహించి మొదటి బహుమతి రూ.2116లు జాలాది ఉమ, రెండో బహుమతి, రూ.1516లు గుంటి పద్మ, మూడో బహుమి రూ.1116లు వడ్లమూడి విజయ, మహిళలు గెలుపొందగా పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి కన్సొలేషన్ బహుమతులు మొత్తం రూ.7500లు విలువ చేసే బహుమతులు అందజేశారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ఉత్తమ బతుకమ్మలకు కమిటీ ఆధ్వర్యంలో ధాతలచే బహుమతులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, డిసి చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, నంబూరు రామారావు, మాదినేని దుర్గాప్రసాద్, నంబూరి విజయరాణి, నంబూరు శ్రీదేవి, సాయిబాబా మందిర బతుకమ్మ కమిటీ సభ్యురాలు రంగా వాసవి, రంగా సౌమ్య, లయన్స్ సభ్యులు ఏపూరి రాజారావు, బండారుపల్లి రవి, ఆలయ నిర్వహణ కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, మిద్దె చిన్న సుబ్బారావు, లగడపాటి బోస్, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

వైరా రూరల్, అక్టోబర్24,ప్రభాతవార్త:
వైరా పట్టణంలో మండలంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9 రోజులు పాటు ఆడబిడ్డల ఆటపాటలు కోలాటాలతో ఎక్కడి నుంచి వచ్చిన అక్కాచెల్లెళ్ళు సందడితో గ్రామాలు పరవశించాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ 9 రోజులపాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళా లోకం సద్దుల బతుకమ్మ రోజు ఆదివారం కావడంతో పెద్ద ఎతునతన



పూలనే పేర్చి సంబరాలు జరుపుకున్నారు. రోజంతా ఉపవాసంతో పూలను పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించారు. 9 రోజులు పాటు నీరాజనాలు అందుకున్న శివుడి ముద్దుల గుమ్మకు నిద్రపోగవురమా నిద్రపోవమ్మా నిద్రకు నూరేళ్ళు నీకు వేయిండ్లు నిన్ను కన్న తల్లికి నూరేళ్ళు వెళ్లి రావమ్మా మళ్లీ రావమ్మా



అంటూ వీడ్కోలు పలికారు. అమావ్యాస నుంచి మండలవ్యాప్తంగా పట్టణంలో ప్రధాన కూడళ్ళలో బతుకమ్మ నమూనాలను తీర్చి దిద్ది పండుగను మరింత శోభయమానంగా చేసిది 8 రోజులు పాటు సాగిన వేడుకంతా ఒక ఎత్తేతే 9వ రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబరాలు ఒక ఎత్తు బంతి తంగేడు గునుగు కట్టాయి పట్టుకుచ్చు చామంతి గుమ్మడి పూలతో ఆదివారం వైరాలో అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చిన ఆడబిడ్డలు వాటిని గద్దె వద్దకు చేర్చి డీజె పాటలతో చిన్నారులు, మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధల ఆనందోత్సాహాలతో పూజించి గంగమ్మ ఒడికి సాగనంపారు. పట్టణంలోని మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మను ఎత్తుకొని వచ్చి అనంతరం వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో ప్రజలను అలరించారు. అనంతరం ఒకరినొకరు తులసి ఆకులు ఒక్కలు సత్తుపండి బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చుపుచ్చుకున్నారు. బతుకమ్మ వేడుకలు ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగతో ముగిశాయి. 9 రోజులు సాయిబాబా మందిరంలో బతుకమ్మ కమిటీ సభ్యులు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, రంగా వాసవి గాంధిచౌక్ కమిటీ ఆధ్వర్యంలో కొప్పురావూరి ఝాన్సి, సుగ్గల మాధవి, రాయపుడి రజిని, మిట్టపల్లి కృష్ణవేణి, వజినేపల్లి నాగరాణి, మాదినేని నాగలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధిచౌక్‌లో రావణ దహన కార్యక్రమంలో ప్రజలు పెద్ద



సంఖ్యలో హాజరయ్యారు. 9 రోజులు ఉత్తమ బతుకమ్మలకు చెరువు ఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని అమలు చేసి తీరుతాం

### రామానగరంలో ఇంటింటికి మ్యానిఫెస్టోను ప్రచారం చేసిన సండ్ర

*సత్తుపల్లి, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):* బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసి తీరుతామని తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు వివరించారు. వచ్చే నెలలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫామ్ అందించిన తరువాత మండలంలో పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఎన్నికల ప్రచారంలో రామానగరంలో తొలిసారిగా ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దగ్గరి నుండి దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలైన రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, రైతు బీమా, షాదీ ముబారక్, 24 గంటల ఉచిత విద్యుత్,



దళితబంధు, ఒంటరి మహిళ, తదితర ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సండ్ర ప్రజలకు వివరించారు. ప్రజలు మెచ్చే పాలన అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి రెండు సార్లు గెలిపించారని, మూడవ సారి కూడా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి నటువంటి ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను దసరా పండుగ సందర్భంగా వారికి అందించడం జరిగింది. ఈ సారి మ్యానిఫెస్టోను కేసీఆర్ భీమా ... ప్రతి ఇంటికి భీమా రూ. 5 లక్షలు, సౌభాగ్య లక్ష్మీ కింద రూ. 3, రైతు బంధు సంవత్సరానికి ఎకరాకు రూ. 16 వేలు చొప్పున,పేద మహిళలకు గ్యాస్ బండ రూ. 400 లకే, కేసీఆర్ ఆరోగ్య రక్ష రూ. 15 లక్షలు, ఆసరా పింఛన్లు రూ. 5016, దివ్యాంగులకు రూ. 6016, అసైన్డ్ భూములపై ఉండే ఆంక్షలు ఎత్తివేసి, యాజమాన్య హక్కుల కల్పనకు కృషి తదితర వాటిని అమలు చేసే విధంగా ముద్రించిన కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే సండ్ర ప్రచారం చేశారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, సర్పంచ్ వేల్పుల కళావతి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటిసి కె. రామారావు, ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు హాజరైనారు.

# ముగిసిన దసరా ఉత్సవాలు



### బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు

*సత్తుపల్లి, అక్టోబర్ 24, (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు అత్యంత అద్భుతంగా జరుపుకునే నవరాత్రి వేడుకలలో మంగళవారం విజయదశమితో నవరాత్రుల ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. దసరా పండుగ పర్వదినానికి ముందుగా తొమ్మిది రోజుల పాటు ఆయా గ్రామాల్లో మహిళలు సాయంత్రం వేళల్లో మహిళలంతా చేరి బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఆడి పాడి సందడి చేస్తారు. ఎంగిలి బతుకమ్మలతో ప్రారంభమైన నవరాత్రులు సద్దుల బతుకమ్మతో ఈ వేడుకలు అత్యంత ఆనందోత్సవాలతో దసరా పండుగ పర్వదినం నాడు బతుకమ్మలతో ఆడి పాడి గ్రామాలల్లోని చెరువులు, నదులలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మల నవరాత్రులలో ప్రతి రోజు మహిళలు వయోబేధం లేకుండా బతుకమ్మలు పేర్చి గౌరి దేవి చుట్టూ కోలాట నృత్యాలతో ఆడుతూ, పాడుతూ సందడి చేస్తారు. మండలంలో సదాశివునిపాలెం గ్రామంలో సర్పంచ్,, ఉప సర్పంచ్, తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, గౌరిగూడెం సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, కాకర్లపల్లి సర్పంచ్ కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, పాకలగూడెం దుగ్గిరాల వాణి రవి, కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్ తదితరుల ఆధ్వర్యంలో పలు గ్రామాలలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రతి రోజు బతుకమ్మలను తీసుకొచ్చి ఆడి పాడిన అందరికీ ఆయా కమిటీల ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు అందజేయడం జరిగింది.

# అభివృద్ధిని చూసి సండ్రను ఆదరించండి



### 1న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి..

*కల్లూరు, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)* సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీరామపురం ఏరియాలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముందుగా కల్లూరు పెద్ద చెరువు కట్టపై గల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇంతటి అభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించిన సండ్రని ప్రజలు మళ్ళీ ఆశీర్వదించాలని, ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టోతో గడప గడపకు బీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఎన్ఎస్పి క్రాస్ రోడ్‌లోని మారుతీనగర్‌లోని ఖాళీ స్థలంలో నవంబర్ 1న జరుగు ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జెట్పి మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, సర్పంచ్ రావి సూర్యనారాయణ, ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, ఏఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, పాలడుగు శంకర్‌రావు, గుండ్ల సందీప్, అజ్మీర జమలయ్య, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి బాబురావు, ఉబ్బన వేణు, మంచాల కృష్ణ, జొన్నలగడ్డ లక్ష్మణ్, చందు, మెరుగు కాళిదాసు, బొల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళకు జరిగిన అవమానంపై నిరసన

*కల్లూరు, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)* మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో డాక్టర్ మట్టా రాగమయి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సందర్భంలో చెన్నూరు గ్రామంలో ఉన్న రామాలయం గుడిలో దర్శనానికి వెళ్తుండగా ఒక దళిత మహిళ అని కూడా చూడకుండా కల్లూరు మండల ప్రధాన పార్టీ నాయకులు అడ్డుకున్నారని తోపులాట, ఘర్షణ జరిగిందని, గుడిలోకి వెళ్ళకుండా అడ్డుకున్నారని, దీనిపై రాగమయి కల్లూరులోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టా దయానంద్ రాగమయి, తాళ్ళ వెంకటేష్, పాపబత్తిని నగేష్, తేళ్ళూరి ప్రసాద్, దామాల సురేష్, నల్లగట్ల కిషోర్, భరత్, భూక్యా కృష్ణ, దారా రంగా, కెవిఆర్, కొలికపోగు కృష్ణ, తేళ్ళూరి ప్రసాద్, ఉస్మాన్, నలగట్ల



పుల్లయ్య, తేలూరి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# సత్తుపల్లి వార్త

## రిటైర్డ్ పోస్టల్ సూపరిండెంట్ మృతి



*తల్లాడ, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)* ఖమ్మం జిల్లా రిటైర్డ్ పోస్టల్ సూపరిండెంట్‌గా విజయవాడ ఆర్ఎంఎస్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన చింతా శ్యాంబాబు (65) మంగళవారం మృతిచెందారు. తల్లాడకు చెందిన శ్యాంబాబు తండ్రి చింతా గోవయ్య పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లోని విధులు నిర్వర్తించారు. శ్యాంబాబు అంచలంచెలుగా ఎదిగి, పోస్టల్ సూపరిండెంట్‌గా విజయ వాడ రైల్వేలో ఆర్ఎంఎస్ పదోన్నతి పొంది పదవీ విరమణ పొందారు. శ్యాంబాబు విధి నిర్వహణలో నిఖచ్చిగా ఉండటంతో పాటు, సౌమ్యునిగా పేరుంది. శ్యాంబాబుకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న పిఆర్‌టియు జిల్లా నాయకులు చింతా రాజు, మాజీ జర్నలిస్టు చింతా కిషోర్, గుంటుపల్లి శ్యామ్, ఎండి. బహదూర్, గుజ్జి వెంకన్న, వైరా జట్పిటిసి నంబూరి కనకదుర్గ తదితరులు శ్యాంబాబు కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు.

## ముగిసిన శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు - ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు



*తల్లాడ, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)* దసరా పండుగను పురస్కరించుకుని శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు వేడుకలు తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కనకదుర్గమ్మ దేవాలయంలో వేడుకలు చైర్మన్ కస్తం రంగారావు ఆధ్వ ర్యంలో ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో వివిధరంగాలకు చెందిన కళాకారులు డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలతో ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వేషాధారణ ఎంతగానో ఆకట్టుకుంది. కొత్తగూడెం రోడ్‌లో గల కనకదుర్గ ఆలయం నుండి రింగ్ రోడ్ సెంటర్ మీదుగా తల్లాడలో ఆర్టీసి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వస్తం రంగారావు, వస్తం మద్ది రామయ్య, బొడ్డు రామలక్ష్మణ్, దూపాటి భద్రరాజు, చల్లా లక్ష్మయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి చెట్టుకు పూజలు

*వైరా, రూరల్ అక్టోబర్24,(ప్రభాతవార్త):* వైరాలోని వరసిద్దివినాయక మందిరం సాయిబాబా మందిరం, అయ్యప్ప దేవాలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో జమ్మికి పూజలు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అవతారంలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు. షిరిడినాధుని మహా సమాధి చెంది రోజు శతాబ్ది సంవత్సర సందర్భంగా ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు సాయినామము, భజనలు, సత్సంగం నిర్వహించారు. జమ్మి ఆకులను పెద్దలకు అందించి పూజలు నిర్వహించారు. కోదండ రామాలయం సీతారాములు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా పురవీధుల నుండి జమ్మి చెట్టు వరకు తీసుకొచ్చి భక్తులు దర్శనం అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను ఉంచిన స్థలం అని ప్రసిద్ధి శమీ వృక్షాన్ని ఆరణి అని పేరుతో కూడా పిలుస్తారు. శమి పూజల్లో కమిటీ సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, లగడపాటి బోస్, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మందిర చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణరావు, లగడపాటి కృష్ణమోహన్, మాదినేని కిషోర్, మిట్టపల్లి కిరణ్ పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఘనంగా దసరా ఉత్సవాలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
నేలకొండపల్లి నందు మంగళవారం సాయంత్రం దసరా పర్వదినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద వివిధ దేవాలయాల ఉత్సవ దేవతామూర్తుల విగ్రహాలతో పారువేట వేడుకగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీరాజగోపాలస్వామి, శ్రీఉత్తరేశ్వరస్వామి, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయాల ఉత్సవ దేవతామూర్తులతో పాటు శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంలకు చెందిన ఉత్సవ దేవతా విగ్రహమూర్తులను మేళతాళాల వాయిద్యాలతో ఊరేగింపుకుగా పారువేట సాగించేందుకు భక్తులు మండల వ్యవసాయ



కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి మొక్క వద్దకు తీసుకు వెళ్ళి శమీ పూజలు వేడుకగా నిర్వహించారు. ఈ పారువేట, జమ్మి శమీపూజకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేసారు. దీంతో ఈ ప్రాంతం జాతరను తలపించింది. ఈ పారువేటను పురస్కరించుకుని యువతీ, యువకుల బృందాలు కోలాటం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్



రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, దేవాదాయశాఖ ఈవో పి.నారాయణాచార్యులు, వివిధ ఆలయాల అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, ముదుంబై రామానుజాచార్యులు, తాటిపాముల లక్ష్మీనర్సింహరావు, శివయ్య, సౌమిత్రి రమేష్, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# కందాళను గెలిపించండి-కారు గుర్తుకే ఓటేయండి

## మద్దులపల్లిలో ఎమ్మెల్సీ తాతా మధు ఇంటింటా ప్రచారం

**ఖమ్మం రూరల్, ప్రభాత వార్త**
బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని, అందరూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో కందాలను అసెంబ్లీకి పంపాలని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో మంగళవారం కందాళ విజయాన్నికాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, యువకులు అందరిని పలకరిస్తూ కేసిఆర్ చేసిన



అభివృద్ధిని వివరిస్తూ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రావాలని, పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల కార్యదర్శి నల్లపునేని



భాస్కర్‌రావు, మద్దులపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నల్లపునేని రమణయ్య, ఎంపిటిసి గొడ్డుగొర్ల వెంకటేశ్వర్లు, కర్లపూడి బాలకృష్ణ, అయితగాని రాములు, గొడ్డుగొర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మండపం వద్ద అన్నదానం



**కామేపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం ముచ్చర్ల టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పిఎసిఎస్ అధ్యక్షుడు తీర్దాల చిదంబరరావు, మాజీ ఎంపీటీసీ కీసర విష్ణువర్దన్ రెడ్డి, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు ప్రారంభించారు.భక్తులు,గ్రామస్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బానోతు తులసి మృతి



**కామేపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం పొన్నెకల్లు ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బర్గగుడెం గ్రామానికి చెందిన బానోతు తులసి మృతి చెందగా కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు మంగళవారం ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యం కల్పించి సానుభూతిని వ్యక్తం చేశారు.చరవాణి ద్వారా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, పొన్నెకల్ ఎంపిటిసి మాలోత్ శంకర్ నాయక్, నాయకులు భుక్యా బాలు నాయక్, ఉప సర్పంచ్ బాబు నాయక్,వల్లభనేని అప్పారావు, బానోతు చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన బానోత్ తావుర్యను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మంగళవారం పరామర్శించారు.ఇటీవల కాలికి సర్జరీ చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతుండటంతో పరామర్శించారు.వారి కుమారుడు బానోత్ వీరన్నకు వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్యం కోసం సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు.ఉపాధివరంగా అవకాశం కల్పించడానికి ఆసరా పెన్షన్,6 గ్యారంటీ పథకాలు వచ్చేటట్లు ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ అనిల్, తేజావత్ రవి, నల్లమోతు శ్రీను, సత్తి వీరబాబు, జి శ్రీను, బానోత్ వీరన్న, ఉపేందర్, గుగులోత్ వంశీ, చల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# పొంగులేటి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



**నేలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
మంగాపురంతండా గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకులు తేజావత్ కోటేశ్వరరావు, భూక్యా భారతి, ధీరావత్ శ్యామలి, ధీరావత్ బాలాజీ, గోబ్రియా, వీరన్న, వంశీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువాలను కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, యడవల్లి సైదులు, మామిడి వెంకన్న, ఆరెకట్ల గురవయ్య, భూక్యా సీత్యా, భూక్యా నరేష్, కట్టెకోల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# 600 మంది భక్తులకు అన్నదానం



**నేలకొండపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయదశమి రోజైన మంగళవారం సుర్దేపల్లి గ్రామం నందు గల శ్రీకనకదుర్గామాత విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆగ్రామ మాజీ సర్పంచ్ కడియాల శ్రీనివాసరావు ప్రారంభించారు. దాదాపు 600 మంది భక్తులకు అన్నదానం చేసారు. ఈ అన్నదానం కార్యక్రమంను దాతలు కుంచం లక్ష్మణరావు, ముత్యాలు దంపతులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సుర్దేపల్లి గ్రామ పెద్దలు వీరబోయిన సోమయ్య, పసల భాస్కరరావు, కుంచం శ్రీను, గుర్రం సత్యనారాయణ, పోలూరి వీరబాబు, రాంబాబు, రెడ్డిమళ్ళ సైదారెడ్డి, యాకయ్య, కనమర్లపూడి విజయ్, బండి సతీష్, గోపి, బలుసు శ్రీనివాసరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బంతి సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

**కామేపల్లి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**





కామేపల్లి మండలంలో బంతిపూలు తోటలను మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బంతిపూల సాగుపై రైతులకు ఆమె క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బంతిపూల సాగుతో అధిక లాభాలు పొందే విధంగా రైతులు దిగుబడిని సాధించుకోవాలని కోరారు.బంతిపూలకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఏవో తారాదేవి తెలిపారు.

# ఈవీఎంల తరలింపునకు ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఈవీఎం గోడౌన్‌లను పరిశీలన**

**ఖమ్మం,అక్టోబర్ 24, ప్రభాతవార్త ః**

రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్యా జిల్లాలోని 5నియోకవర్గాలకు కేటాయించిన ఈవిఎంల తరలింపుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఈవిఎం గోడౌన్ నుండి 5నియోజకవర్గాల కొరకు ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలకు ఈవిఎం, సియు, వివిపాట్ల తరలింపు కొరకు పోలిస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి విపీ గౌతమ్ ఏర్పాట్లను పరిశలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20న నూతన కలెక్టరేట్‌లోని కాన్పరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోగా మంగళవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల యంత్రాలను సిద్దం చేసుకొని



నియోజకవర్గాల వారీగా ఖమ్మం నియోజకవర్గవర్గంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పాలేరు నియోజకవర్గంలోని కిట్స్ కళాశాల, మధిర నియోజకవర్గంలోని మధిర ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల, వైరా నియోజకవర్గంలోని వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాల, సత్తుపల్లి నియోజకవర్గంలోని స్దానిక జ్యోతి నిలయం హైస్కూల్‌లలో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని, ఆ తర్వాత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అబ్జర్వర్ పర్యవేక్షణల్తో 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియేను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు బి సత్యప్రసాద్, డి మదుసూదన్‌నాయక్, మున్సిపల్ కమీషనర్



ఆదర్శ్ సురభి, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, జడ్పి సీఈవో, వివి అప్పారావు, డీటీవో సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి టి కిషన్‌రావు, ఆర్డీవోలు జి గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం పట్టణ ఏసీపీ హరికృష్ణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్‌పి విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిది ఆర్ ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బాలగంగాధర్ తిలక్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి కృష్ణ, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, బీఎస్‌పి పార్టీ ప్రతినిధి ఉపేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఆయుధపూజలు

**హాజరైన కమిషనర్ దంపతులు**

**ఖమ్మం అక్టోబర్ 24, ప్రభాతవార్త :**



ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ ఆయన సతీమణి హృదయమేనన్ కుటుంబ సమేతంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శక్తికి త్రీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు.అనంతరం కమిషనర్ దంపతులు వాహన పూజలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఎసీపీలు గణేష్, హరికృష్ణ, బస్వారెడ్డి, ప్రసన్నకుమార్, నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, సిఐలు స్వామి, సత్యనారాయణ, శ్రీధర్, చిట్టిబాబు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీరామలీల మహోత్సవం

**(మొదటి పేజీ తరువాయి..)**

ముగింపు సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా యుద్దకాండ, పేయాళ్వార్ తిరునక్షత్రం, ఆళ్వార్ తిరుమంజనం, సంక్షేమ రామాయణ పూర్ణాహుతి, శ్రీసీతారామ చంద్రస్వామి వారికి మహాపట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు శ్రీస్వామి వారు ప్రధాన ఆలయం నుంచి మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ దసరా మండపానికి వేంచేసారు. శ్రీస్వామివారిని దసరా మండపం నందు వేంచేపు గావించి విజయోత్సవం, శమీపూజ, ఆయుధపూజ, శ్రీరామలీలమహోత్సవములు కన్నుల పండువగా నిర్వహించారు. పలువురు దంపతులు స్వామి వారి సేవల్లో పాల్గొని తరించారు. రామలీల మహోత్సవం అనంతరం శ్రీస్వామి వారికి ఆళ్వార్‌చుట్టు సేవ, విశేషభోగ నివేదన నిర్వహించారు. దసరా మండప ప్రాంగణంలో జరిగిన పై కార్యక్రమాలు తిలకించడానికి పెద్దఎత్తున భక్తజనం పాల్గొని తరించారు. అర్చక స్వాములు శమిపూజ, జమ్మిచెట్లు విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ .. దసరా పండుగ రోజున శమీ పూజ చేస్తారని, తరువాత జమ్మి ఆకులను పంచు కుంటారని, దీని వెనుక పురాణ కథలు ఎన్నో ఉన్నాయని, జమ్మి చెట్టును హిందువులు చాలా పవిత్రంగా భావిస్తారని అన్నారు. అమృతం కోసం దేవతలు పాలసముద్రాన్ని చిలికే సమ యంలో దేవతావృక్షాలు కూడా వచ్చాయని, అందులో శమీ (జమ్మి) వృక్షం ఒకటని చెపుతారు. త్రేతా యుగంలో రాముడు శమీ వృక్షానికి పూజ చేసి వెళ్ళినందున రావణాసురుడి మీద యుద్దం గెలిచాడని, విజయం సాధిం చాడని అన్నారు. పాండువులు అజ్ఞాత వాసానికి వెళ్ళేటప్పుడు తమ తమ ఆయుధాలను మూట కట్టి శమీవృక్షం పై పెట్టి అజ్ఞాత వాసం పూర్తయ్యేవరకు తమ ఆయుధాలను కాపాడాలని శమీ వృక్షానికి పూజలు చేసి అజ్ఞాతవాసం తరువాత జమ్మి చెట్టుకు పూజ చేసి ఆయుధా లను తీసుకుని యుద్ధంలో గెలిచారని తెలియ జేశారు. అప్పటి నుండి శమీ వృక్షాన్ని పూజిస్తే అపజయం ఉండదని నమ్మతారని అన్నారు. కావున విజయదశమి రోజున విజయాలు కలగా లని శమీ వృక్షానికి పూజ చేసి శమీ పూజలు చేస్తారని తెలిపారు. చివరిగా రావణాసురుడి బొమ్మను కాల్చి సంబురాలను సమాప్తి చేశారు.

# దసరా ఉత్సవం అదుర్స్



**-పటాకుల మోతలతో హోరెత్తిన భద్రాద్రి స్టేడియం**

**-ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు**

**-మరింత అద్భుతంగా నిర్వహించుకుందాం**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24**

మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో దసరా ఉత్సవం సంబరాలు అంబరాన్నంటాయి. పటాకుల మోతలతో భద్రాద్రి స్టేడియం హోరెత్తింది. రామలీల బాణాసంచా కార్యక్రమం ఎంతగానో అకట్టుకోగా రంగు రంగుల పటాకుల మోతలతో వెలుగులు విరజిమ్మాయి. అందర్ని సాంస్కృతిక కార్యక్రమాలు లరించాయి. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఏరియాలోని సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు, అన్నియూనియన్ల ప్రతినిధులు, మణుగూరు ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్‌వారి సహాకారంతో దసరా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని, వచ్చే ఏడాది మరింత అద్భుంతగా దసరా వేడుకలు



నిర్వహించుకునేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్పీ రాఘవేందర్‌రావు, సీఐ రమాకాంత్, ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి, ఏరియా అధికారులు వీసం కృష్ణయ్య, డి. వెంకటేశ్వర్లు, యం. నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, రాంబాబు, సలగల రమేష్, డాక్టర్ శేషగిరిరావు, సింగు శ్రీనివాసరావు, సబ్బీరుద్దీన్, వి. రామేశ్వరరావు, మదార్‌సాహెబ్, ఏరియా యూనియన్ల నాయకులు వి. ప్రభాకర్‌రావు, వై. రాంగోపాల్, వి. జాన్, వి. వెంకటరత్నం. నాసర్‌పాషా, సేవా. లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల, లక్ష్మీనగరంలో వైభవంగా శమీపూజ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భా గంగా మంగళవారం శమీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో వైభవంగా శమీ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శమీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు పోలీసు స్టేషన్‌లో రక్తదాన శిబిరం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం 9 గంటలకు భద్రాచలం పోలీసు స్టేషన్ నందు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఐ నాగరాజురెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున భద్రాచలం యువత పెద్ద ఎత్తున బ్లడ్ డోనేషన్ క్యాంపులో పాల్గొని, రక్తదానం చేసి దేశభక్తిని చాటుకోవాలని సీఐ అన్నారు.